# విలేఖరులు కావలెను



తెలుగు రాష్ట్రాల్లో అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారీగా టుడే తెలంగాణ తెలుగు దినపత్రికకు రిపోర్టర్లు కావలెను. అనుభవం ఆసక్తి గలవారు సంప్రదించండి

98665 32777

todaytelangananews6@gmail.com
www.todaytelangananews.com



TO-DAY TELANGANA
Telugu News Paper

# టుడే తెలంగాణ

తెలుగు దినపత్రిక — నిజం మా నైజం


పంచాంగం - 07 జూలై 2026 - మంగళవారం

శ్రీ పరాభవ నామ సంవత్సరం
ఉత్తరాయణం - గ్రీష్మ ఋతువు
జ్యేష్ఠ మాసం - కృష్ణపక్షం
సూర్యోదయం - తె. 5:50
సూర్యాస్తమయం - సా. 6:50
తిథి - చవితి మ. 12:37 వరకు తరువాత పంచమి
సంస్కృత వారం - స్థిర వాసరః
నక్షత్రం - ధనిష్ఠ మ. 1:32 వరకు తరువాత శతభిష
యోగం - ప్రీతి సా. 4:57 వరకు
కరణం - భాలవ మ. 12:37 వరకు, భాలవ మ. 12:37 వరకు
వర్జ్యం - రా. 9:21 నుండి రా. 11:03 వరకు
దుర్ముహూర్తం - ఉ. 7:34 నుండి ఉ. 8:26 వరకు
రాహుకాలం - ఉ. 9:05 నుండి ఉ. 10:42 వరకు
యమగండం - మ. 1:58 నుండి మ. 3:35 వరకు
గుళికాకాలం - తె. 5:50 నుండి ఉ. 7:27 వరకు
బ్రహ్మ ముహూర్తం - తె. 4:14 నుండి తె. 5:02 వరకు
అమృత ఘడియలు - లేదు అభిజిత్ ముహూర్తం - ఉ. 11:54 నుండి మ. 12:46 వరకు


సంపుటి: 3 సంచిక: 332 www.todaytelangananews.com తెలంగాణ / ఆంధ్ర ప్రదేశ్ మంగళవారం, జూలై 07 2026 పేజీలు: 8 వెల: రూ. 5/-

Published from , Suryapet, Nalgonda, Khammam, Bhadradri Kothagudem, Hyderabad, Ranga reddy, Nizamabad, Adilabad ,


## ముఖర్జీ సేవలు నిరుపమానం

**- దలైలామాతో అనుబంధం గుర్తు చేసుకున్న కిషన్ రెడ్డి**



**హైదరాబాద్,జూలై 6 :** శ్యామప్రసాద్ జయంతి, దలైలామా జన్మదినం సందర్భంగా కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి ఘనంగా నివాళి అర్పించారు. మిగతా2లో...

## ముగ్గురు పిల్లలున్న జంటలకు 5వేల నజరానా

**- ఏపి ప్రభుత్వం కీలక ఆదేశాలు**

**అమరావతి,జూలై 6 :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జనాభా సమ తుల్యతను కాపాడటం , కుటుంబ సంక్షేమాన్ని పెంపొందించడం లక్ష్యంగా ఒక వినూత్న నిర్ణయాన్ని తీసుకుంది. రాష్ట్రంలో ఎక్కువ సంతానాన్ని మిగతా2లో...



## బండి భగీరత్ బెయిల్‌పై ముగిసిన వాదనలు

**- తీర్పును రిజర్వ్ చేసిన హైకోర్టు**

**హైదరాబాద్,జూలై 6 :** పోక్సో కేసులో నిందితుడిగా ఉన్న బండి భగీరథ్ బెయిల్ పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టులో వాదనలు ముగిశాయి. భగీరథ్‌కు బెయిల్ మంజూరు చేయవద్దని బాధితురాలి తరఫు న్యాయవాదులు వాదనలు వినిపించారు. మిగతా2లో...

# పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి పెద్దపీట

**- ఎకో టూరిజం పార్కుల అభివృద్ధికి చర్యలు: పర్యాటకంపై సమీక్షలో సిఎం రేవంత్**



**హైదరాబాద్,జూలై 6 :** తారామతి బారాదరి, దుర్గం చెరువులను పూర్తిస్థాయి పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి చేయాలని అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. పర్యాటక కేంద్రాలను గుర్తించి అభివృద్ధికి చర్యలు తీసుకోవాలన్నారు. పర్యాటక రంగాన్ని అభివృద్ధికి అనవరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. ఎంసీఆర్‌హెచ్ఆర్‌డీలో పర్యాటకశాఖపై సీఎం సమీక్ష నిర్వహించారు. మంజీరా, దిల్‌కుషా గెస్ట్ హౌస్‌లను ఆధునికీకరించాలని.. టూరిజం హబ్ డెవలప్‌మెంట్ పథకం మిగతా2లో...



## కాళేశ్వరం ఎనిమిదో వింత అన్న పెద్దమనిషి అసెంబ్లీకి రావాలి: పొంగులేటి

**హైదరాబాద్,జూలై 6:** కాళేశ్వరం కట్టింది, ఓపెన్ చేసింది బిఆర్ఎసేనని.. కూలింది తమ హయాంలోనే అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు. బిఆర్ఎస్ కు చిత్తశుద్ధి, నిజాయితీ ఉంటే..కాళేశ్వరానికి ఈ గతి పట్టేది కాదని అన్నారు. మాజీ సిఎం కెసిఆర్, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పై పొంగులేటి విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మిగతా2లో...

## బిజెపి కార్యాలయంలో శ్యామాప్రసాద్ ముఖర్జీ జయంతి

**- ఘనంగా నివాళి అర్పించిన నేతలు రాంచంద్రరావు, దత్తాత్రేయ**

**- కాంగ్రెస్, బిఆర్ఎస్‌ల తీరుపై మండిపడ్డ రాంచంద్రరావు**

**హైదరాబాద్,జూలై 6 :** జనసంఘ్ వ్యవస్థాపకుడు డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలను బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయతో పాటు పలువురు పార్టీ నాయకులు మిగతా2లో...



## ఆరు రోజుల పాటు ప్రధాని విదేశీ పర్యటన

**● ఇండోనేషియాకు చేరుకున్న ప్రధాని మోడీ ● గగనతలంలో యుద్ధవిమానాల ఎస్కార్ట్ ● ఘనంగా స్వాగతం పలికిన ఇండోనేసియా అధ్యక్షుడు**



**న్యూఢిల్లీ,జూలై 6 :** ప్రధాని నరేంద్రమోదీ ఇండోనేసియా పర్యటనకు వెళ్లారు. ఈ సందర్భంగా ఆయనకు అరుదైన గౌరవం లభించింది. మోదీని ఆ దేశం ప్రత్యేకంగా స్వాగతించింది. ఆయన ప్రయాణిస్తున్న విమానం జకార్తా గగతనలంలోకి ప్రవేశించగానే.. ఆ దేశ వైమానిక దళానికి చెందిన యుద్ధ విమానాలు ఎస్కార్ట్‌గా వచ్చాయి. ప్రధాని మోదీ విమానాశ్రయానికి చేరుకోగానే ఇండోనేసియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంతో స్వాగతం పలికారు. ఈ విషయాన్ని ప్రధాని మోదీ సోషల్ మీడియాలో పంచుకున్నారు. తాను జకార్తా చేరుకున్నానని.. ప్రబోవో సుబియాంతో స్వాగతం పలికిన తీరు తనను ఎంతగానో కదిలించిందని పేర్కొన్నారు. అన్ని రంగాల్లో ఇరు దేశాల మధ్య భాగస్వామ్యాన్ని మరింత పెంచే లక్ష్యంతో ముందుకు వెళ్తామన్నారు. ఇండోనేసియాలో పర్యటన ముగిసిన అనంతరం ప్రధాని మోదీ జులై 8న ఆస్ట్రేలియా మిగతా2లో...



## అయోధ్య విరాళాల దోపిడీ వ్యవహారం

**దేశానికి బిజెపి క్షమాపణలు చెప్పాలన్న పొన్నం**

**సిద్దిపేట,జూలై 6 :** అయోధ్య విరాళాల చోరీపై బిజెపి దేశానికి క్షమాపణలు చెప్పాలని మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. జేపీ నాయకులు.. రాముని పేరుతో, అక్షింతలపై విరాళాలు అడుక్కున్నారని విమర్శించారు. బీజేపీ నాయకుల అవినీతిని గుర్తించి అయోధ్య ప్రజలే ఆ పార్టీ ఎంపీని ఓడించారన్నారు. ఈ విషయంలో బీజేపీ స్పందించి.. దేశ ప్రజలందరికీ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. శ్రీరామునికి రామ జన్మభూమిలో రామ మందిర విరాళారం నిర్మాణానికి ప్రజలు ఎవరి స్థితికి తగ్గట్టు వారు విరాళాలు ఇచ్చారని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. విరాళాల్లో కోట్ల రూపాయలు అవినీతి జరిగిందని ఆరోపించారు. రాజకీయంగా ఎదగడానికి రాముని పేరును కమలం పార్టీ వాడుకుందని ఆరోపించారు. రాజకీయం వేరు, భక్తి వేరని మంత్రి తెలిపారు. ఈ విషయంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, అమిత్ షా, యూపీ ముఖ్యమంత్రిదే బాధ్యత అని అన్నారు. రాముడి హుండీలోని విరాళాలను ఎత్తుకెళ్లడం దేశ ప్రజలకు అవమానకరమన్నారు. భక్తి పేరుతో, రాముని పేరుతో రాజకీయం చేసే వారి రంగును మిగతా2లో...

## జూన్ 2028 నాటికి ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పూర్తి

**● కార్మికుల భద్రతకు ఎలాంటి రాజీ లేదు ● ప్రాజెక్టు పూర్తితో 4.01 లక్షల ఎకరాలకు సాగునీరు ● టన్నెల్, రిజర్వాయర్లు, కాలువల పనులు సమాంతరంగా పూర్తి ● మూడింతలు పెంచిన సిబ్బంది... ఆధునిక యంత్రాలతో పనులు వేగవంతం: మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి**



**హైదరాబాద్,జూలై 6 :** దక్షిణ తెలంగాణ రైతుల దశాబ్దాల కల అయిన ఎలిమినేటి మాధవరెడ్డి శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ ప్రాజెక్టును జూన్ ?2028 నాటికి తప్పకుండా పూర్తి చేస్తామని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. అదే సమయంలో టన్నెల్ పనుల్లో పాల్గొంటున్న కార్మికుల భద్రత విషయంలో ఎలాంటి రాజీ ఉండబోదని ఆయన తేల్చిచెప్పారు. ÷రిళిమవారం రోజున డాక్టర్ బి.ఆర్.అంబెద్కర్ సచివాలయంలో ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టుపై ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించిన మంత్రి, ఈ ప్రాజెక్టు కేవలం ఇంజినీరింగ్ నిర్మాణం మాత్రమే కాదని, దక్షిణ తెలంగాణ ప్రజల చిరకాల ఆకాంక్షకు రూపం ఇవ్వడమేనని పేర్కొన్నారు. ప్రభుత్వం అవసరమైన నిధులు, భూసేకరణ, సాంకేతిక అనుమతులు, పరిపాలనా అనుమతులను వేగంగా పూర్తి చేసి పనులు నిరంతరాయంగా సాగేందుకు అన్ని చర్యలు తీసుకుంటోందని తెలిపారు. టన్నెల్‌తో పాటు డిండి ప్రాజెక్టు, బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లు, కాలువల నిర్మాణాన్ని మిగతా2లో...

## కాళేశ్వరంను కూలేశ్వరం చేసింది ఎవరు?

**● లక్ష కోట్లు పెట్టి ప్రజల సొమ్ము దుబారా చేశారు**

**● కాళేశ్వరంపై కెటిఆర్ డ్రామాలు కట్టిపెడితే మంచిది**

**● బిఆర్ఎస్ తీరుపై మండిపడ్డ మంత్రి సీతక్క**



**మహబూబాబాద్,జూలై 6 :** కాళేశ్వరం పేరుతో కెటిఆర్ డ్రామాలు చేస్తున్నారని మంత్రి సీతక్క ఎద్దేవా చేశారు. మాజీ మంత్రి కేటీఆర్ తీరుపై పై మంత్రి సీతక్క తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం మహబూబాబాద్‌లో పర్యటించి, పలు కార్యక్రమాల్లో మంత్రి సీతక్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడారు. కేటీఆర్‌కు అధికార దాహమే తప్ప... ప్రజలపై ప్రేమ లేదని విమర్శించారు. మిగతా2లో...

# ముగ్గురు పిల్లలున్న జంటలకు 5వేల నజరానా

(మొదటి పేజీ తరువాయి)

ప్రోత్సహించేలా సరికొత్త నగదు బహుమతులను, ప్రోత్సాహకాలను ప్రకటిస్తూ కీలక ఉత్తర్వులు జారీ చేసింది. దక్షిణాది రాష్ట్రాల్లో మారుతున్న జనాభా రేటు, వృద్ధుల సంఖ్య పెరుగుతుండటం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని ప్రభుత్వం ఈ అడుగులు వేస్తోంది. నూతన విధానం ప్రకారం? ముగ్గురు లేదా అంతకంటే ఎక్కువ మంది పిల్లలు ఉన్న కుటుంబాలను ప్రభుత్వం ప్రత్యేకంగా అభినందించనుంది. ఇందులో భాగంగా ప్రతి జిల్లాలో ముగ్గురు లేదా అంతకంటే ఎక్కువ మంది పిల్లలు కలిగిన మూడు ఉత్తమ జంటలను ఎంపిక చేసి, వారికి రూ. 5,000 చొప్పున నగదు ప్రోత్సాహక బహుమతిని అందజేయనున్నారు. వైద్య ఆరోగ్య శాఖ సమక్షంలో ఈ ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా జరగనుంది. కేవలం సంతానాన్ని పెంచడమే కాకుండా, తల్లి మరియు పుట్టబోయే బిడ్డ ఆరోగ్యం కూడా అంతే ముఖ్యమని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఇందులో భాగంగా ఒక కాన్పుకు, మరో కాన్పుకు మధ్య కనీసం రెండేళ్ల కాలం పాటు విరామం పాటించిన దంపతులకు సైతం రూ. 5,000 నగదు ప్రోత్సాహకాన్ని అందించాలని నిర్ణయించారు. ఇది తల్లుల శారీరక ఆరోగ్యానికి ఎంతగానో దోహదపడుతుందని అధికారులు భావిస్తున్నారు. సరికొత్త విధానాలు , కుటుంబ నియంత్రణ/సంక్షేమ మార్పులపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. ఈ అవగాహన సదస్సులు, ప్రచార కార్యక్రమాల కోసం పబ్లిసిటీ బ్జడెట్ కింద రూ. 56 లక్షల నిధులను విడుదల చేసింది. గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు ప్రతి ఒక్కరికీ ఈ పథకాలపై స్పష్టత వచ్చేలా సమాచార శాఖ, ఆరోగ్య శాఖలు కలిసి పనిచేయను న్నాయి. ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి ప్రభుత్వం ఒక ప్రత్యేక వారోత్సవాన్ని నిర్వహించనుంది. ఈ నెల 11వ తేదీ నుండి 18వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ప్రత్యేక అవగాహన ప్రచార కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపట్టనున్నారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు మరియు ఆరోగ్య శాఖ అధికారులు పాల్గొని అర్హులైన దంపతులను గుర్తించి, ప్రభుత్వ మార్గదర్శకాలపై అవగాహన కల్పిస్తారు. ఈ ప్రతిపాదనలు భవిష్యత్తులో ఏపీ జనాభా స్థిరీకరణకు, మానవ వనరుల అభివృద్ధికి ఎంతో తోడ్పడతాయని ప్రభుత్వం ఆశిస్తోంది.

# ఆరు రోజుల పాటు ప్రధాని విదేశీ పర్యటన

(మొదటి పేజీ తరువాయి)

చేరుకుంటారు. జులై 9న అక్కడ జరిగే 'మెల్‌బోర్న్ మీట్స్ మోదీ' కార్యక్రమంలో పాల్గొంటారు. అక్కడి నుంచి న్యూజిలాండ్‌కు వెళ్లనున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇవాళ ఇండోనేషియా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ దేశాల పర్యటనకు బయలుదేరారు. జులై 6 నుంచి 11 వరకు కొనసాగనున్న ఈ ఆరు రోజుల పర్యటనలో ఆయా దేశాల అధినేతలతో ద్వైపాక్షిక చర్చలు జరపనున్నారు మోదీ. ద్వైపాక్షిక సంబంధాల పురోగతిని సమీక్షించడంతో పాటు వాణిజ్యం, పెట్టుబడులు, రక్షణ, ఇండో-పసిఫిక్ ప్రాంతీయ సహకారం వంటి అంశాలపై కీలకంగా చర్చించనున్నారు. అలాగే భారతీయ ప్రవాసులను ఉద్దేశించి ప్రసంగించడంతో పాటు ప్రముఖ వ్యాపారవేత్తలతోనూ సమావేశం కానున్నారు. పర్యటనకు ముందు ప్రధాని నరేంద్ర మోదీ ఓ కీలక ప్రకటన విడుదల చేశారు. ఇండోనేషియా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ పర్యటనలు భారత యాక్ట్ ఈస్ట్ పాలసీ, మహాసాగర్ విజన్‌కు మరింత బలం చేకూరుస్తాయని ఆయన తెలిపారు. స్వేచ్ఛాయుత, బహిరంగ, సమ్మిళిత ఇండో-పసిఫిక్ ప్రాంత నిర్మాణంపై భారత్ నిబద్ధతను ఈ పర్యటన మరింత బలోపేతం చేస్తుందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ప్రధాని మోదీ జులై 6 నుంచి 8 వరకు ఇండోనేషియాలో పర్యటించనున్నారు. ఆ దేశ అధ్యక్షుడు ప్రబోవో సుబియాంతో ఆహ్వానం మేరకు ఈ పర్యటన జరుగుతోంది. ప్రధానిగా నరేంద్ర మోదీ నాలుగోసారి ఇండోనేషియాలో పర్యటిస్తున్నారు. జకార్తాలో అధ్యక్షుడు ప్రబోవో సుబియాంతోతో ప్రధాని మోదీ సమావేశమై ద్వైపాక్షిక సంబంధాల పురోగతిని సమీక్షించనున్నారు. అనంతరం భారతీయ ప్రవాసులను ఉద్దేశించి భారీ సభలో ప్రసంగించను న్నారు. అలాగే యునెస్కో ప్రపంచ వారసత్వ జాబితాలో ఉన్న యోగ్యకర్తలోని ప్రంబనన్ ఆలయ సముదాయాన్ని సందర్శించనున్నారు. ఇండోనేషియా పర్యటన అనంతరం జులై 8 నుంచి 10 వరకు ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్‌లో ప్రధాని మోదీ పర్యటించనున్నారు. ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ ఆల్బనీస్‌తో ద్వైపాక్షిక చర్చలు జరపనున్నారు. అలాగే ఆ దేశ గవర్నర్ జనరల్ సామ్ మోస్టిన్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకోనున్నారు. ఈ సందర్భంగా నిర్వహించే ఇండియా-ఆస్ట్రేలియా సీఈఓల ఫోరంలో పాల్గొని ఇరు దేశాల ప్రముఖ పారిశ్రామికవేత్తలను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. భారతీయ ప్రవాసులతోనూ ప్రత్యేకంగా సమావేశమవుతారు. ఆస్ట్రేలియాపర్యటన అనంతరం జులై 10, 11 తేదీల్లో న్యూజిలాండ్‌లో ప్రధాని మోదీ పర్యటించనున్నారు. ఆ దేశ ప్రధానమంత్రి క్రిస్టోఫర్ లక్సన్ ఆహ్వానం మేరకు ఈ పర్యటన జరుగనుంది. మరోవైపు దాదాపు నాలుగు దశాబ్దాల తర్వాత న్యూజిలాండ్‌ను సందర్శిస్తున్న తొలి భారత ప్రధానమంత్రిగా మోదీ నిలవనున్నారు. ఆక్‌లాండ్‌లో ప్రధాని లక్సన్‌తో సమావేశమై వాణిజ్యం, పెట్టుబడు లు, రక్షణ, ద్వైపాక్షిక సహకారం తదితర అంశాలపై సమగ్రంగా చర్చించనున్నారు. గత రెండేళ్లలో ఇరు దేశాల మధ్య ముఖ్యంగా వాణిజ్యం, రక్షణ రంగాల్లో నమోదైన పురోగతిని సమీక్షించ నున్నారు. అదే సమయంలో ప్రముఖ వ్యాపార, క్రీడా రంగాల ప్రముఖులతోనూ ప్రధాని నరేంద్ర మోదీ సమావేశం కానున్నారు. ఆ తర్వాత భారతీయ ప్రవాసులను ఉద్దేశించి భారీ సభలో ప్రసంగించనున్నారు.

# బిజెపి కార్యాలయంలో శ్యామాప్రసాద్ ముఖర్జీ జయంతి

(మొదటి పేజీ తరువాయి)

పాల్గొని శ్యామా ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాంచందర్ రావు మాట్లాడుతూ.. అఖండ భారత సాధన కోసం జీవితాంతం కృషి చేసిన మహానేత శ్యామా ప్రసాద్ ముఖర్జీ సేవలను స్మరించు కున్నారు. దేశ సమైక్యత, జాతీయత కోసం ఆయన చేసిన త్యాగాలు ప్రతి భారతీయుడికి స్ఫూర్తిదా యకమని పేర్కొన్నారు. అనంతరం రాష్ట్ర రాజకీయా లపై స్పందించిన ఆయన కాళేశ్వరం ప్రాజెక్టు అంశం లో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు రాజకీయ నాటకాలు ఆడుతున్నాయని ఆరోపించారు. కాళేశ్వరం డ్యాం భద్రతపై జాతీయ డ్యాం భద్రతా సంస్థ హెచ్చరికలు చేసినప్పటికీ ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోలేదని విమర్శించారు. ఇప్పటికీ మరమ్మతులు ప్రారంభించక పోవడం ప్రభుత్వ ఘోర నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టును ఏటీఎంలా మార్చుకుని భారీ అవినీతికి పాల్పడిందని ఆరోపించిన రాంచందర్ రావు, ఆ అవినీతి అంశాలపై సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు మౌనం వహిస్తున్నారని ప్రశ్నించారు. అవినీతిపై నామమాత్ర చర్యలతో ప్రభుత్వం చేతులు దులుపుకుందని.. కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయని విమర్శించారు. మరోవైపు హైడ్రా చర్యలపై కూడా ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. హైడ్రా పేరుతో పేదల ఇళ్లను మాత్రమే కూల్చివేస్తున్నారని, అయితే ఎంఐఎంకు చెందిన అక్రమ నిర్మాణాలపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ఫాతిమా విద్యాసంస్థలలో నిబంధనల ఉల్లంఘనలు జరిగినట్లు అధికారులే కోర్టుకు తెలిపారని, హైకోర్టు కూడా అభ్యంతరాలు వ్యక్తం చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని అన్నారు. ఆక్రమణలు జరిగినట్లు అంగీకరించినప్పటికీ అక్రమ నిర్మాణాలను తొలగించకపోవడం వెనుక కాంగ్రెస్, ఎంఐఎం దోస్తీ కారణమని రాంచందర్ రావు ఆరోపించారు. హైడ్రా నిష్పక్షపాతంగా పనిచేసి అందరికీ ఒకే విధమైన న్యాయం చేయాలని, హైకోర్టు ఆదేశాల మేరకు ఎంఐఎంకు చెందిన అక్రమ నిర్మాణాలపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే కాంగ్రెస్, ఎంఐఎం, హైడ్రా వైఖరికి వ్యతిరేకంగా బీజేపీ రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ప్రజాపోరాటం చేపడుతుందని రాంచందర్ రావు అన్నారు.

# జూన్ 2028 నాటికి ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పూర్తి



(మొదటి పేజీ తరువాయి)

ఒకే సమగ్ర ప్రాజెక్టుగా భావించి నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో టన్నెల్ పనులు పునఃప్రారంభించిన తర్వాత ఇప్పటికే అర కిలోమీటర్‌కు పైగా పురోగతి నమోదైందని తెలిపారు. దేవరకొండ వైపు నుంచి పనులు సంతృప్తికరంగా కొనసాగుతున్నాయని, శ్రీశైలం వైపు కూడా అన్ని భద్రతా ప్రమాణాలు పాటిస్తూ పనులు సాగుతున్నాయని చెప్పారు. టన్నెల్ పనులను మరింత వేగవంతం చేసేందుకు మూడు అత్యాధునిక ఆర్మ్ బూమర్ యంత్రాలు ముంబై పోర్టుకు చేరాయని, ఈ నెలాఖరులో పనుల ప్రదేశానికి చేరుకుని నిర్మాణ వేగాన్ని మరింత పెంచనున్నాయని వెల్లడించారు. ఎస్ఎల్‌బీసీ ద్వారా శ్రీశైలం జలాశయం నుంచి 40 టీఎంసీల నీటిని తరలించి 4.01 లక్షల ఎకరాలకు సాగునీరు, 618 ఎ÷-లోరైడ్ ప్రభావిత గ్రామాలకు సురక్షిత తాగునీరు, అలాగే పారిశ్రామిక అవసరాలకు నీటి సరఫరా అందుతుందని మంత్రి వివరించారు. ఈ ప్రాజెక్టుకు సవరించిన పరిపాలనా అనుమతి వ్యయం సుమారు రూ.12,718 కోట్లు అని తెలిపారు. పనుల వేగం ఎంత ముఖ్యమైనదైనా, కార్మికుల భద్రత దానికంటే ముఖ్యమని మంత్రి స్పష్టం చేశారు. టన్నెల్ అంతటా తగిన లైటింగ్, సమర్థవం తమైన వెంటిలేషన్, సీనియర్ జియాలజిస్టులు, అథారిటీ ఇంజినీర్లు, నిపుణుల నిరంతర పర్యవేక్షణతో పనులు కొనసాగించాలని ఆదేశించారు. నాణ్యతా ప్రమాణాలపై ఎలాంటి రాజీ ఉండకూడదని స్పష్టం చేశారు. న్నెల్ వద్ద పనిచేసే సిబ్బందిని ఇప్పటికే మూడింతలు పెంచినట్లు, అదనపు యంత్రాలు, ప్రత్యేక పరికరాలు, సాంకేతిక నిపుణులను సమీకరిస్తున్నట్లు తెలిపారు. యంత్రాల రవాణా, కస్టమ్స్ అనుమతులు, సాంకేతిక సిబ్బంది నియామకం వంటి అంశాల్లో ఎలాంటి ఆలస్యం జరగకుండా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డిండి ప్రాజెక్టు, నక్కలగండి రిజర్వాయర్, పెండ్లిపాకల బ్యాలెన్సింగ్ రిజర్వాయర్, కాలువల నెట్‌వర్క్ పూర్తయితేనే ఎస్-ఎల్‌బీసీ పూర్తి ప్రయోజనాలు రైతులకు అందుతాయని మంత్రి తెలిపారు. భూసేకరణ పరిహారాన్ని రైతుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా జమ చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. హై లెవల్ కెనాల్, లో లెవల్ కెనాల్, ఉదయ సముద్రం ఎత్తిపోతల పథకం, కాలువల సామర్థ్య పెంపు పనులపైనా సమీక్ష నిర్వహించిన మంత్రి, అవసరమైన చోట కాలువలను విస్తరించి భవిష్యత్తులో అదనపు నీటి ప్రవాహాలను సురక్షితంగా మోయగల విధంగా రూపకల్పన చేయాలని అధికారులను ఆదేశించారు. 'ఎస్ఎల్‌బీసీ, డిండి ప్రాజెక్టులను జూన్?2028 నాటికి అన్ని విధాలుగా పూర్తి చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం. ఈ ప్రాజెక్టులు దక్షిణ తెలంగాణ రైతాంగానికి శాశ్వత సాగునీటి భరోసా, బాధిత ప్రాంతాలకు సురక్షిత తాగునీరు అందించి ఆ ప్రాంత అభివృద్ధికి కొత్త దిశ చూపిస్తాయి' అని అన్నారు. సమీక్షలో నీటిపారుదల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఈ. శ్రీధర్, టన్నెల్ నిపుణుడు కల్నల్ పరిక్షిత్ మెహ్రా, ఇంజినీర్-ఇన్-చీఫ్ (జనరల్) వి. రమేష్ బాబు, ఉన్నతాధికారులు, నిర్మాణ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి పెద్దపీట

(మొదటి పేజీ తరువాయి)

కింద వికారాబాద్ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలన్నారు. అక్కడ వీరభద్ర స్వామి ఆలయాన్ని అభివృద్ధి చేయడంతో పాటు యాదగిరిగుట్ట తరహాలో కమిటీ ఏర్పాటు చేయాలని సూచించారు. క్యూర్ పరిధిలోని అటవీశాఖ భూములను ఎకో టూరిజంగా అభివృద్ధి చేయాలన్నారు.గుర్రంగూడ ఎకో పార్కు తరహాలో నగరంలో మరిన్ని పార్కులను తీర్చిదిద్దాలని సూచించారు. ఫ్యూచర్ సిటీలోని అటవీ భూములను అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేయాలి. అర్బన్ ఫారెస్ట్ ప్రాజెక్టుల కోసం ప్రత్యేకాధికారులను నియమించాలన్నారు. పురానాపూల్, హెరిటేజ్ బ్రిడ్జిలను పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దాలి. ట్రాఫిక్‌ను మళ్లించి బ్రిడ్జిపై పర్యాటకుల కోసం ఏర్పాట్లు చేయాలి. డిసెంబర్‌లో జరిగే గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సమిట్ ఏర్పాట్లు ప్రారంభించాలని సీఎం రేవంత్ దిశానిర్దేశర చేశారు.

# అయోధ్య విరాళాల దోపిడీ వ్యవహారం

(మొదటి పేజీ తరువాయి)

ప్రజలు గుర్తించాలని తెలిపారు. దేవుడి పేరుపై బీజేపీ స్కాం చేసిందని మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు. అయోధ్యలో రామ జన్మభూమి నిర్మాణం జరగాలనీ శిలాన్యాసం రాజీవ్ గాంధీ గారు వేశారు..అయోధ్య ట్రస్ట్ నిర్వాహకులు ప్రధాని మోడీ, అమిత్ షా,ముఖ్యమంత్రి గారికి సన్నిహితులు వారు ఎందుకు స్పందించడం లేదన్నారు. హుండీలు కొల్లగొట్టారు..రాముని పేరు మీద దేశ వ్యాప్తంగా వసూలు చేసిన చందాలు ఎత్తుకొని పోయారు.. ఇక్కడ ప్రతి ఊర్లో అక్షింతలు పంచి ఓట్లు అడిగారు.. మీకు రామునికి వ్యతిరేకం కాదు..మేము శ్రీరాముడి కళ్యాణంలో పాల్గొంటాం..ఇల్లంతకుంట రామాలయంలో నేను ఎంపీగా ఉన్నప్పుడు ప్రారంభించిన బోజన కార్యక్రమం ఇప్పటికీ నడుస్తుంది..రామాలయం పై బీజేపీ పెద్దలు స్పందించాలి...భక్తి పేరు మీద రాముని పేరు మీద రాజకీయాలు చేసే వారు మాట్లాడాలని పొన్నం అన్నారు. అక్కడ జరిగిన దానిపై పొరపాటు అని దేశ ప్రజలకు క్షమాపణలు అడగాలి..రామ జన్మభూమి అయోధ్య ఆలయంలో సొమ్ములు దొంగిలించడంపై హిందువులు అందరికీ అవమానం..దేవుడి పేరు మీద జరిగిన స్కాం.. దేవుడి స్కాం కి వాడుకున్న పార్టీ బీజేపీ అన్నారు. మజ్లిస్ పేరు తీయంది కిషన్ రెడ్డి బతకడు..కిషన్ రెడ్డి గెలవాలంటే మజ్లిస్ ను తిట్టాలి ఇది వారి రాజకీయాలు అంటూ విమర్శించారు. రాష్ట్రంలో ఓటరు సవరణ పక్రియ జరుగుతుంది. ఓటరు సవరణ ప్రజాస్వామ్యంలో చాలా ముఖ్యమైంది..ప్రతి ఇంటింటా ఎన్యూమరేషన్ ఫారాలు చేరాయి.. బిఎల్‌వోలతో సమన్వయం చేసుకుంటూ అర్హత కలిగిన ఒక ఓటు కూడా మిస్ కాకుండా చూడాలన్నారు. నేను స్వయంగా ఏడు మండలాలు ప్రత్యక్షంగా తిరిగాను..మా పార్టీ కార్యకర్తలకు శిక్షణ ఇచ్చాం..హైదరాబాద్ ,సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలో బతిస పై ఉప ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో జరిగింది..ఓటరు సవరణ పక్రియ విజయవంతంగా జరగాలని అన్నారు.

# ముఖర్జీ సేవలు నిరుపమానం

(మొదటి పేజీ తరువాయి)

ముఖర్జీ సేవలను ఆయన కొనియాడారు. అలాగే దలైలామా ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. దలైలామాతో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ .. హైదరాబాద్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న తీరుపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డి సర్కారుకు మజ్లిస్ పార్టీ అంటే భయమా, ప్రేమా లేక రెండూ ఉన్నాయా అని ఆయన ప్రశ్నించారు. భూములు, రియల్ ఎస్టేట్ వ్యవహారాల్లో కమిషన్ల కోసం ఆరాటపడుతున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం.. ఇందుకోసం సామాన్య ప్రజల జీవనోపాధిని బలిచేస్తోందని ఆరోపించారు. అదే సమయంలో మజ్లిస్ పార్టీ అగ్రనేతల ప్రయోజనాలను కాపాడేందుకు ఈ ప్రభుత్వం ఎంత దూరమైనా వెళ్లేందుకు వెనుకాడటం లేదని మండిపడ్డారు. రేవంత్ సర్కార్ సాగిస్తున్న పక్షపాత పాలనకు హైడ్రా చర్యలే ప్రత్యక్ష ఉదాహరణ అని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

# బండి భగీరత్ బెయిల్‌పై ముగిసిన వాదనలు

(మొదటి పేజీ తరువాయి)

భగీరథ్‌కు బెయిల్ మంజూరు చేస్తే సాక్షులను ప్రభావితం చేసే అవకాశముందని కోర్టులో పేట్ బషీరాబాద్ పోలీసులు కౌంటర్ దాఖలు చేశారు. నిందితుడిపై బాలిక తల్లి ఫిర్యాదు చేయగా పోక్సో కేసు నమోదు చేశామని తెలిపారు. బాలిక వాంగ్మూలాన్ని నమోదు చేశాక ఆరోపణలు తీవ్రంగా ఉండట ంతో అభియోగాలను సవరించినట్లు పోలీసులు చెప్పారు. బాధితురాలి వాంగ్మూలం ప్రకారం నిందితుడు స్నేహం పేరుతో పరిచయం చేసుకుని, పలుమార్లు లైంగిక దాడికి పాల్పడ్డాడంటూ ప్రభు త్వం తరఫు న్యాయవాది కోర్టుకు తెలియజేశారు. బండి భగీరథ్ తండ్రి కేంద్ర మంత్రి కాబట్టి కేసుపై ప్రభావం చూపుతోందని బాధితురాలి తరఫు న్యాయవాది వాదించారు. దర్యాప్తు దశలో బెయిల్ మం జూరు చేయవద్దని కోరారు. ఇంకా ఈ కేసులో సాక్షులను విచారణ చేయాల్సి ఉందని.. బెయిల్‌పై బయటకు వస్తే సాక్షులు స్టేట్‌మెంట్ ఇవ్వడానికి నిరాకరించే అవకాశం ఉందని పేర్కొన్నారు. బండి భగీరథ్ జైల్లో ఉన్నప్పుడే కేసు విచారణ పారదర్శకంగా జరుగుతుందని కోర్టులో బాధితురాలి తరఫు న్యాయవాది వాదనలు వినిపించారు. ఇరుపక్షాల వాదనలు ముగియడంతో తీర్పును హైకోర్టు రిజర్వ్ చేసింది.

# కాళేశ్వరం ఎనిమిదో వింత అన్న పెద్దమనిషి అసెంబ్లీకి రావాలి: పొంగులేటి

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడుతూ..కాళేశ్వరం కట్టడానికి బిఆర్ఎస్ ప్రభుత్వానికి రూ.లక్షల కోట్లు వచ్చాయి కానీ పేదవా డికి ఇల్లు కట్టించి ఇవ్వడానికి వారికి మనసు రాలేదని పొంగులేటి మండిపడ్డారు. బిఆర్ఎస్ సలహా లు, సూచనలు ఇస్తామంటే అసెంబ్లీ పెడతామని, కాళేశ్వరం ఎనిమిదో వింత అన్న పెద్దమనిషి అసెంబ్లీకి రావాలని సూచించారు. బిఆర్ఎస్ చేసిన పాపాలన్నీ చెప్పి అసెంబ్లీ సాక్షిగా కడుక్కోవాలని, ఇప్పటికైనా అసెంబ్లీకి వచ్చి కాళేశ్వరంపై వివరణ ఇవ్వాలని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సూచించారు.

# కాళేశ్వరంను కూలేశ్వరం చేసింది ఎవరు?

(మొదటి పేజీ తరువాయి)

పదేళ్లు అధికారంలో ఉండి ఏం చేశారని మంత్రి ప్రశ్నించారు. కాళేశ్వరం కట్టింది.. కూలిపోయింది బీఆర్ఎస్ హయాంలోనే అని ప్రస్తావించారు. కాళేశ్వరం పేరుతో లక్షన్నర కోట్లను వృథా చేశారని ఆరోపించారు. మళ్లీ అధికారం కావాలంటున్నారని.. ఆ ప్రాజెక్టులో నీటిని నిల్వచేస్తే పరివాహక గ్రామాలన్నీ కొట్టుకుపోవాలని కేటీఆర్ చూస్తున్నారా.. అని మంత్రి సీతక్క ప్రశ్నించారు. పదేళ్లలో తెలంగాణ ప్రజల జీవితాలను బీఆర్ఎస్ తాకట్టు పెట్టిందని మంత్రి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్లలో నీటి పారుదల శాఖను నాశనం చేశారని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ నాయకులు ఏది ముట్టుకుంటే అది నాశనమని విమర్శించారు. తాము అధికారంలోకి వచ్చాక ఇరిగేషన్ శాఖను చక్కదిద్దామని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ నాయకుల లాభం కోసం కాళేశ్వరం కట్టారు తప్ప.. తెలంగాణ ప్రజల కోసం కాదని చెప్పుకొచ్చారు. కోట్లు ఖర్చు చేసి నామమాత్రపు ఆయకట్టు ఇచ్చారని మంత్రి తెలిపారు. ఆ ప్రాజెక్టులు అన్ని అసంపూర్తిగా ఉన్నాయని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు కట్టింది కేసీఆర్ హయాంలోనే.. కూలిపోయింది వాళ్ల హయాంలోనే అని ఇంజినీర్లు రిపోర్ట్ ఇచ్చారని ప్రస్తావించారు. కన్నెపల్లి పంపు దగ్గరకు పోయి ప్రాణహిత పంపు ఆన్ చేసి నీళ్లు ఇవ్వాలంటూ మాజీ మంత్రి కేటీఆర్ నాటకాలు ఆడుతున్నారని వ్యంగ్యంగా అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు సరిగ్గా కడితే ఈ పరిస్థితి వచ్చేది కాదని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ వల్లే కాళేశ్వరం నీళ్లు ఉపయోగించలేక పోతున్నామని అన్నారు. నాసిరక నిర్మాణం వల్లే మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ప్రాజెక్టులు ఉపయోగించలేక పోతున్నామని మంత్రి ఉత్తమ్ వెల్లడించారు. కాళేశ్వరం ప్రాజెక్టు ఫౌండేషన్ తప్పుగా ఉందని అధికారులు రిపోర్ట్ ఇచ్చారని తెలిపారు. కాళేశ్వరం ఇలానే కొనసాగిస్తే ప్రమాదమని అంతర్జాతీయ, జాతీయ నీటి నిపుణులు నివేదిక ఇచ్చారని అన్నారు.

TO-DAY TELANGANA Telugu News Paper
టుడే తెలంగాణ
తెలుగు దినపత్రిక నిజం మా నైజం

# సీనియర్ స్కూల్ అసిస్టెంట్లకు జీహెచ్ఎంల బాధ్యతలు

హైదరాబాద్ :రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య ఏటా తగ్గుతూ వస్తోంది. ఈ విషయాన్ని గమనించిన విద్యాశాఖ విద్యార్థుల నమోదును 10% పెంచాలని అధికారులు, ఉపాధ్యాయు లకు లక్ష్యాన్ని నిర్దేశించింది. అయితే ఉన్నత పాఠశాలల నిర్వహణలో కీలకమైన గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల పోస్టులు పెద్ద సంఖ్యలో ఖాళీగా ఉండటం ఆందోళన కలిగిస్తోంది. ముఖ్యంగా రాష్ట్రంలోని ఉన్నత పాఠశాలల్లో 11% పాఠశాలలు ప్రస్తుతం ఇన్‌ఛార్జ్ ప్రధానోపాధ్యాయుల పర్యవేక్షణలో నడుస్తున్నాయి. అప్‌గ్రేడ్ చేసిన పాఠశాలలను కూడా పరిగణనలోకి తీసుకుంటే 16% పాఠశాలల్లో పూర్తిస్థాయి జీహెచ్ఎంలు లేరుఇప్పట్లో పదోన్నతులు లేనట్లే నా : గతంలో జీహెచ్ఎం పదవికి పదోన్నతి పొందడానికి టీజీపీఎస్సీ నిర్వహించే డిపార్ట్‌మెంట్ టెస్ట్‌ల్లో ఉత్తీర్ణులైతే సరిపోయేది. కానీ సుప్రీంకోర్టు తీర్పు తర్వాత పదోన్నతులకు కూడా టెట్ తప్పనిసరి అయింది. దీనివల్ల 2009లో జారీ చేసిన సర్వీస్ రూల్స్ జీవోలు 9 అలాగే 10లలో సవరణలు చేయాల్సిన అవసరం ఏర్పడింది. ఇప్పటికే టెట్? ఉత్తీర్ణులైన వారు పదోన్నతుల కోసం డిమాండ్ చేస్తున్నారు. దాదాపు 30,000 మంది ఉపాధ్యాయులింకా ఆ పరీక్షలో పాస్? కాలేదు. వారి పరిస్థితిని కూడా ప్రభుత్వం పరిగణనలోకి తీసుకునే అవకాశం ఉందని విద్యాశాఖ వర్గాలు సూచిస్తున్నాయి.సీనియర్ స్కూల్ అసిస్టెంట్లు జీహెచ్ఎంలుగా : రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ పరిధిలో 4,450 ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. గత ఆగస్టులో జరిగిన ఉపాధ్యాయుల పదోన్నతుల ప్రక్రియలో 880 మంది స్కూల్ అసిస్టెంట్లు గెజిటెడ్? గా మారారు. అదే సమయంలో పదవీ విరమణల కారణంగా సుమారు 480 ప్రధానోపాధ్యాయుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వారి స్థానంలో సీనియర్ స్కూల్ అసిస్టెంట్లకు ఇన్‌ఛార్జ్ జీహెచ్?ఎంల బాధ్యతలు అప్పగించారు. వారు తరగతి గది బోధనతో పాటు పాఠశాల పరిపాలనా బాధ్యతలను కూడా నిర్వహించాల్సి వస్తోంది.




అంతేకాకుండా ప్రాథమిక పాఠశాల నుంచి 261 పాఠశాలలు ఉన్నత పాఠశాలలుగా అప్‌గ్రేడ్? అయ్యాయి. కానీ అక్కడ జీహెచ్?ఎం పోస్టులు మంజూరు కాలేదు. దీంతో అక్కడ కూడా సీనియర్ స్కూల్ అసిస్టెంట్లే ఇన్‌ఛార్జ్‌లుగా వ్యవహరిస్తున్నారు. గతంలో ప్రభు త్వానికి ప్రతిపాదనలు : విద్యార్థుల సంఖ్యను పెంచాలని విద్యాశాఖ ఒత్తిడి తెస్తోంది. కానీ అధిక విద్యార్థులు ఉన్న పాఠశాలల్లో మాత్రం ఏళ్ల తరబడి జీహెచ్ఎం పోస్టులను మంజూరు చేయట్లేదని పీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు చెన్నయ్య ప్రశ్నిస్తున్నారు. ఏడాది క్రితం పాఠశాల విద్యాశాఖ అధికారులు 261 జీహెచ్?ఎం, 1,800 పీఈటీ పోస్టుల మంజూరు కోరుతూ ప్రభుత్వానికి ప్రతిపాదనలు సమర్పించారు. అయినా వాటికి ఇంకా ఆమోదం లభించలేదు. క్యూర్ పరిధిలో పాఠశాలల అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి సారించింది. అలాగే ఖాళీ పోస్ట్?లను కూడా మంజూరు చేయాలని టీచర్లు అంటున్నారు. అధ్యాపకుల స్థానాల్లో ట్యూటర్లు : గత ప్రభుత్వం 2022లో జీఓ నంబర్ 141 ప్రకారం ఖమ్మం జిల్లాలోని పాలేరు నర్సింగ్ కళాశాల, 2023లో జీఓ నం.8 ప్రకారం సత్తుపల్లి, తాండూరులోని కళాశాలల్లో సిబ్బంది నియామకానికి సర్క్యులర్ జారీ చేశారు. కానీ దాంట్లో అధ్యాపకుల స్థానంలో ట్యూటర్లు'గా పేర్కొంటూ ఉత్తర్వులు విడుదల చేశారు. దీంతో విద్యార్థులు పూర్తి స్థాయి బోధన కరవై ఇబ్బంది పడుతున్నారు. త్వరలోనే ఈ సమస్య పరిష్కారమయ్యే అవకాశం ఉందని డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ నర్సింగ్ ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ విద్యుల్లత పేర్కొన్నారు.

# గంజాయి రవాణా అరికట్టేందుకు కార్యాచరణ

మణుగూరు, జులై 06: రాష్ట్రంలో గంజాయి రవాణాను అరికట్టేందుకు కార్యాచరణ రూపొం దిస్తున్నాం అని తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ తెలిపారు. సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని మణుగూరులో నూతన పోలీస్ స్టేషన్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం డీజీపీ సీవీ ఆనంద్ మాట్లాడుతూ.. ప్రతి పోలీస్ అధికారి డ్రగ్స్‌పై పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. గంజాయి పెంచే వారిని తీవ్రవాదుల కంటే ఎక్కువగా పరిగణిస్తామని హెచ్చరించారు. ప్రజలకు మంచి సేవలు అంది ంచాలని ఈ సందర్భంగా పోలీసులకు ఆయన సూచించారు.ప్రజలకు ఆటంకం కలగకుండా శాంతి భద్రతలు కాపాడాలని పోలీసులకు తెలంగాణ డీజీపీ స్పష్టం చేశారు. ఏఐ టెక్నాలజీతో ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని పోలీసులకు వివరించారు. యువత డ్రగ్స్‌కి అలవాటు కాకుండా ఉండేందుకు కఠినమైన చర్యలు చేపట్టాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో మావోయిస్టులను పూర్తిగా అదుపు చేశామని గుర్తు చేశారు. ప్రస్తుతం కొత్తగా మాదక ద్రవ్యాలు, సైబర్ క్రైమ్స్, రోడ్డు ప్రమాదాలపై దృష్టి సారించాలని పోలీసులకు స్పష్టం చేశారు.



# బండి భగీరథ్ బెయిల్‌పై హైకోర్టులో ముగిసిన వాదనలు.. తీర్పు రిజర్వ్






హైదరాబాద్, జులై 6: పోక్సో కేసులో నిందితుడిగా ఉన్న బండి భగీరథ్ బెయిల్ పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టులో వాదనలు ముగిశాయి. భగీరథ్‌కు బెయిల్ మంజూరు చేయవద్దని బాధితురాలి తరఫు న్యాయవాదులు వాదనలు వినిపించారు. భగీరథ్‌కు బెయిల్ మంజూరు చేస్తే సాక్షులను ప్రభావితం చేసే అవకాశముందని కోర్టులో పేట్ బషీరాబాద్ పోలీసులు కౌంటర్ దాఖలు చేశారు. నిందితుడిపై బాలిక తల్లి ఫిర్యాదు చేయగా పోక్సో కేసు నమోదు చేశామని తెలిపారు. బాలిక వాంగ్మూలాన్ని నమోదు చేశాక ఆరోపణలు తీవ్రంగా ఉండటంతో అభియోగా లను సవరించినట్లు పోలీసులు చెప్పారు. బాధితురాలి వాంగ్మూలం ప్రకారం నిందితుడు స్నేహం పేరుతో పరిచయం చేసుకుని, పలుమార్లు లైంగిక దాడికి పాల్పడ్డాడంటూ ప్రభుత్వం తరఫు న్యాయవాది కోర్టుకు తెలియజేశారు.బండి భగీరథ్ తండ్రి కేంద్ర మంత్రి కాబట్టి కేసుపై ప్రభావం చూపుతోందని బాధితురాలి తరఫు న్యాయవాది వాదించారు. దర్యాప్తు దశలో బెయిల్ మంజూరు చేయవద్దని కోరారు. ఇంకా ఈ కేసులో సాక్షులను విచారణ చేయాల్సి ఉందని.. బెయిల్‌పై బయటకు వస్తే సాక్షులు స్టేట్‌మెంట్ ఇవ్వడానికి నిరాకరించే అవకాశం ఉందని పేర్కొన్నారు. బండి భగీరథ్ జైల్లో ఉన్నప్పుడే కేసు విచారణ పారదర్శకంగా జరుగుతుందని కోర్టులో బాధితురాలి తరఫు న్యాయవాది వాదనలు వినిపించారు. ఇరుప క్షాల వాదనలు ముగియడంతో హైకోర్టు రిజర్వ్ చేసింది.

# తెలంగాణలో పోలీస్ నోటిఫికేషన్.. 7,437 పోస్టుల భర్తీకి సర్కార్ గ్రీన్ సిగ్నల్,

హైదరాబాద్ :తెలంగాణలోని నిరుద్యోగ యువతకు ప్రభుత్వం మరో తీపి కబురు అందించింది. రాష్ట్ర హోంశాఖలో ఖాళీగా ఉన్న వివిధ పోస్టుల భర్తీకి సంబంధించి మరోసారి కొలువుల జాతర మొదలైంది. మొత్తం 7,437 పోస్టులను ప్రత్యక్ష నియామక ప్రక్రియ ద్వారా భర్తీ చేసేందుకు ప్రభుత్వం అన్ని రకాల అనుమతులు మంజూరు చేస్తూ అధికారికంగా జీవోలు విడుదల చేసింది. ఈ నేపథ్యంలో భర్తీ ప్రక్రియకు సంబంధించిన ప్రాథమిక సన్నాహాలను వేగవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర పోలీస్ నియామక మండలి ని ప్రభుత్వం ఆదేశించింది.ఈ మెగా రిక్రూట్‌మెంట్‌లో భాగంగా కేవలం పోలీసు శాఖలోనే కాకుండా, అనుబంధ విభాగాలైన అగ్నిమాపక విపత్తు నిర్వహణ, జైళ్లు, ప్రత్యేక రక్షణ దళంలోని ఎస్సై, కానిస్టేబుల్, ఇతర సమానమైన పోస్టులను భర్తీ చేయనున్నారు. ఈ భారీ నోటిఫికేషన్ నేపథ్యంలో హోం శాఖ ముఖ్యకార్యదర్శితో పాటు, ఆయా విభాగాల అధిపతులు ఖాళీ పోస్టుల పూర్తి వివరాలను సేకరించే పనిలో నిమగ్నమయ్యారు. కొత్త జోనల్ విధానం ప్రకారం స్థానిక కేడర్ల వారీగా పోస్టుల విభజన, రోస్టర్ పాయింట్లు, విద్యా, శారీరక అర్హతల వివరాలను ఆయా విభాగాలు పంపించిన వెంటనే అధికారిక నోటిఫికేషన్ జారీ చేసేందుకు బోర్డు సిద్ధంగా ఉందని మండలి ఛైర్మన్ వి.వి.శ్రీనివాసరావు ఆదివారం ఒక ప్రకటనలో స్పష్టం చేశారు.



విభాగాల వారీగా ఖాళీల వివరాలు ఇలా..
సివిల్ ఎస్సై - 148
ఏఆర్ ఎస్సై-14
టీజీఎస్పీ ఏఆర్ ఎస్సై- 12
ఎస్ఏఆర్ సీపీఎల్ ఎస్సై -3
ఫింగర్ ప్రింట్ బ్యూరో ఏఎస్సై - 23
సివిల్ కానిస్టేబుల్ -3,697
ఏఆర్ కానిస్టేబుల్ -1,052
ఎస్ఏఆర్ సీపీఎల్ కానిస్టేబుల్ -24
కానిస్టేబుల్(డ్రైవర్) పీటీవో -20
కానిస్టేబుల్ (మెకానిక్) పీటీవో -7
అగ్నిమాపక శాఖలో..
స్టేషన్ ఫైర్ ఆఫీసర్ -39
ఫైర్ ఫైటర్ -751
జైళ్ల శాఖలో..
డిప్యూటీ జైలర్ (మెన్) -14
డిప్యూటీ జైలర్ (ఉమెన్) -196
వార్డర్(పురుషులు) -1
వార్డర్ (మహిళలు) -12
స్పెషల్ ప్రొటక్షన్ ఫోర్స్..
ఎస్సై -44
కానిస్టేబుల్ -1,380

# రాజధాని కార్పొరేషన్లలో ట్రాన్స్‌జెండర్లకు అధికారిక ప్రాతినిధ్యం

హైదరాబాద్ :హైదరాబాద్ మహానగర పాలనలో సుమారు ఏడు దశాబ్దాల తర్వాత అత్యంత చారిత్రాత్మక మార్పు చోటుచేసుకోబోతోంది. ప్రస్తుతం అమలులో ఉన్న జీహెచ్ఎంసీ స్థానంలో కొత్తగా కోర్ అర్బన్ రీజియన్ - 2026 చట్టాన్ని తీసుకురావాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నూతన సమగ్ర పరిపాలన బిల్లుకు సంబంధించిన ముసాయిదాను ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది. ఈ బిల్లుపై ప్రజలు, వివిధ రంగాల నిపుణుల నుంచి సలహాలు, సూచనలు, అభ్యంతరాలను స్వీకరించేందుకు ఈ నెల 24వ తేదీ వరకు గడువు విధించింది. ఇందుకోసం జీహెచ్ఎంసీ అధికారిక వెబ్‌సైట్‌లో ముసాయిదా బిల్లు కాపీని అందుబాటులో ఉంచారు. వెబ్‌పేజీ కింద ఉన్న ప్రొసీడ్ టు ఫీడ్‌బ్యాక్ అనే లింక్ ద్వారా పౌరులు తమ అభిప్రాయాలను ప్రభుత్వానికి నేరుగా పంపవచ్చు. ఈ ప్రతిపాదనలను పరిశీలించి, అవసరమైన మార్పులు చేసిన అనంతరం రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో ఈ బిల్లును ఆమోదింపజేసుకోవాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.నిజానికి 71 ఏళ్ల క్రితం 1955లో కేవలం 15 లక్షల జనాభా ఉన్న హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అవసరాల కోసం అప్పటి చట్టాన్ని రూపొందించారు. కాలక్రమేణా జీహెచ్ఎంసీగా మారినప్పటికీ పాత చట్టమే కొనసాగింది. ఇటీవల గ్రేటర్ హైదరాబాద్‌ను మూడు కార్పొరేషన్లుగా పునర్విభజించిన ప్రభుత్వం, భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా పాత చట్టానికి ప్రత్యామ్నాయంగా ఈ క్యూర్-2026 బిల్లును తీసుకువచ్చింది. ఈ కొత్త చట్టంలో పాత జీహెచ్ఎంసీ చట్టంలోని కార్పొరేషన్లు, స్టాండింగ్ కమిటీలు, కమిషనర్లు, వార్డు కమిటీలు, ఆస్తిపన్ను మదింపు, రుణాల సేకరణ అధికారాలు మరియు జంతు సంరక్షణ వంటి ప్రధానాంశాలు యథాతథంగా కొనసాగుతాయి. అయితే, కొన్ని విప్లవాత్మక మార్పులను ఇందులో చేర్చారు. మొదటిసారిగా కార్పొరేషన్లలో ట్రాన్స్‌జెండర్లకు అధికారిక ప్రాతినిధ్యం కల్పించే అంశాన్ని చేర్చగా.. కార్పొరేటర్ల అనర్హతకు సంబంధించిన కొన్ని పాత నిబంధనలను తొలగించారు. అదేవిధంగా, ప్రస్తుతం హైదరాబాద్‌లో ఉన్న ఇంటి అద్దె ప్రాతిపదికన ఆస్తిపన్ను విధించే విధానానికి స్వస్తి చెప్పనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మున్సిపాలిటీల్లో అమలులో ఉన్న భూమి విలువ ఆధారిత పన్ను విధానాన్ని ఇకపై క్యూర్ పరిధిలో అమలు చేయాలని ప్రతిపాదించడంతో నగరంలో ఆస్తిపన్ను పెరిగే అవకాశం కారాలు మరియు జంతు సంరక్షణ వంటి ప్రధా ఉంది. నగర సమగ్ర పర్యవేక్షణ కోసం ముఖ్యమంత్రి అధ్యక్షతన క్యూర్ అపెక్స్ గవర్నెన్స్ కౌన్సిల్, ఒక ఎగ్జిక్యూటివ్ కమిటీ ఏర్పాటవుతాయి. దీని పరిధిలోకి హైడ్రా, విపత్తు నిర్వహణ, ట్రాఫిక్ నియంత్రణ, వాతావరణ మార్పులు, వారసత్వ పరిరక్షణ, ఆహార భద్రత, లింగ సమానత్వం, కార్మిక సంక్షేమ సంస్థలు రానున్నాయి. అత్యవసర సమయాల్లో సత్వర స్పందన కోసం క్యూర్ స్మార్ట్ గవర్నెన్స్ కేంద్రం, ఫిర్యాదుల పరిష్కారానికి క్యూర్ అప్పిలేట్ అథారిటీ ఏర్పాటవుతాయి.




# కేసీఆర్ ప్రారంభించిన గురుకులాల్లో గిరిజనులకు నాణ్యమైన విద్యా



జైనూర్ : తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించిన గురుకు లాల్లో గిరిజన విద్యార్థులకు నాణ్యమైన అందించారని ఆసిఫాబాద్ శాసన సభ్యురాలు కోవ లక్ష్మి అన్నా రు. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండలం బుసిమెట్టలోని గిరిజన గురుకుల జూనియర్ కళాశాలలో కంపౌండ్ వాల్ నిర్మాణానికి భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గిరిజన బిడ్డల చదువుకు , భద్రతకు నాటి ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. కంపౌండ్ వాల్ నిర్మాణం పనులు పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటు లోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జైనూర్ మండల మార్కెట్ కమిటీ ఛైర్మన్ కుడిమేత విశ్వనాథ్, ఫాక్స్ ఛైర్మన్ కొడప హన్ను పటేల్, జైనూర్ సర్పంచ్ కొడప ప్రకాష్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఇంతియాజు లాల, ఉపాధ్యక్షుడు శంకర్ కొలం, నాయకులు సతీష్ మండే,మాజీ సర్పంచ్ కొముర శ్యామ్ రావు, సర్పంచులు. ధ్రువ సింధు, బావ్బావ్ రావు, మిశ్రం నగేష్, ఉప సర్పంచులు కుండలిక్ విశ్వనాథ్ , అధికారులు పాల్గొన్నారు.

# టవాళ్ల సహాయంతో జైలు నుంచి పోక్సో నిందితుడు పరారీ.. విస్తృతంగా పోలీసుల గాలింపు




మహబూబ్‌నగర్ : మైనర్ బాలిక తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు పోక్సో కేసులో మహబూబ్‌నగర్ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న నిందితుడు ఒకరు జైలు నుంచి పారిపోయిన విషయం జిల్లాలో సంచలనం కలిగించింది. వనపర్తి జిల్లా అమరచింత మండలం నందిమల్ల గ్రామానికి చెందిన కిషోర్ రెడ్డి మైనర్ బాలికను ప్రేమించి పెళ్లి చేసుకున్నాడని అమ్మాయి తల్లిదండ్రులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో అతడిపై పోక్సో కేసు నమోదు అయింది.దీంతో అతడు 25 రోజులుగా మహబూబ్‌నగర్ జిల్లా జైలులో రిమాండ్‌లో ఉన్నాడు. ఇదిలా ఉండగా జైలు నుంచి పరారీ కావడానికి కిషోర్ అనేక సార్లు రెక్కి నిర్వహించినట్లు తెలుస్తోంది. తోటి ఖైదీల టవాళ్లను( తీసుకొని బాత్‌రూం ఎక్కి అక్కడి నుంచి గోడ మీదకు చేరి టవాళ్లను ఒకదానికొకటి కట్టి 18 ఫీట్ల గోడ దాటుకొని కిందికి దిగి పరారీ అయినట్లు జైలు సిబ్బంది గుర్తించారు.

# ఓ వైపు రైతు మొగులు దిక్కు చూస్తుంటే.. మరోవైపు లక్ష క్యూసెక్కుల నీళ్లు వృధాగా పోతున్నయి

హైదరాబాద్: మల్లాపూర్‌లో జరిగిన 18వ హమాలీ యూనియన్ మహాసభకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు క్యామ మల్లేష్, హమాలీ సంఘం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. నిన్ననే అందుబాటులో ఉన్న గౌరవ శాసనసభ్యులమందరం కూడా కన్నెపల్లి పంప్‌హౌజ్ దగ్గరకి పోయినం. కాళేశ్వరం ప్రాజెక్టు ఎక్కడనైతే మేడిగడ్డ బ్యారేజ్ ఉందో 10 కిలోమీటర్ల ఇవతలి వైపు కన్నెపల్లి పంప్‌హౌస్ ఉన్నది. నిన్న అక్కడికి పోయి చూసినం.. దేశమంతా, రాష్ట్రమంతటానేమో వర్షాల్లేవు. 33 జిల్లాల్లో 26 జిల్లాల్లో వర్షాభావ పరిస్థితులున్నయ్. వర్షం తక్కువ పడ్డది. రైతు ఆకాశం దిక్కు చూస్తున్నడు. కానీ అక్కడికి పోతే లక్ష క్యూసెక్కుల నీళ్లు కిందికి పోతున్నయన్నారు.కేసీఆర్ సార్ కాళేశ్వరం ప్రాజెక్టు ఎందుకు కట్టిండంటే మొత్తం ఎక్కడైనా సరే కరువున్నా.. వర్షం లేకపోయినా గోదావరిలో ఏ పాయింట్ దగ్గర నీళ్లుంటయో ఆ పాయింట్ వెతికి అక్కడ ప్రాజెక్టు కట్టిండు. అక్కడ పోయి చూస్తే లక్ష క్యూసెక్కుల నీళ్లు కిందికి ఉత్తగనే పోతున్నయ్. అందుకే నిన్న అక్కడికి పోయి రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినం. అయ్యా ముఖ్యమంత్రి మీకు మా మీద కోపముంటే కేసులు పెట్టుకో, ఏమన్నా చేసుకో.. కానీ మా మీద కోపం రైతుల మీద తీయకు. కన్నెపల్లి పంప్ దగ్గర లక్ష క్యూసెక్కుల నీళ్లు కిందికి పోతున్నయ్. అక్కడ నువ్వు చేయాల్సిందల్లా రెండు పంపులు ఆన్ చేస్తే చాలు. మొత్తం రాష్ట్రమంతా కాళేశ్వరం ప్రాజెక్టు వల్ల సుభిక్షమైతది. దయచేసి ఆ పని చెయ్ అంటే చేస్తలేడన్నారు.ముఖ్యమంత్రికి తెలుసు.. నీళ్లిచ్చినం అనుకో.. యూరియా ఇయ్యాలి.. మరి యూరియాఇస్తే పంట పండుతది. పంట పండితే మళ్లీ పంటలు కొంటే మద్దతు ధర ఇయ్యాలే.



TO-DAY TELANGANA
Telugu News Paper
టుడే తెలంగాణ
తెలుగు దినపత్రిక
నిజం మా నైజం

# ఏపీ అభివృద్ధికి అడ్డుపడితే ప్రజలు సహించరు.



**నెల్లూరు, జులై 6 :** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఏపీ మంత్రి నారాయణ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీలో జరుగుతున్న అభివృద్ధి పనులకు అడ్డుపడితే ప్రజలు సహించ రని.. మంచిని చెడుగా చూపిస్తే, ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. సోమవారం) నెల్లూరులో మంత్రి నారాయణ పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మల్లెల సంజీవయ్య హైస్కూల్, ప్రైమరీ స్కూల్‌లో మధ్యాహ్న భోజన నాణ్యతను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు.వైసీపీ హయాంలో మూసేసిన వీఆర్సీని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పున: ప్రారంభించామని మంత్రి తెలిపారు. వీఆర్సీని తలదన్నేలా మరో 15 హైస్కూ ల్స్‌ను ఆధు కీకరిస్తున్నామని చెప్పు కొచ్చారు. వచ్చే విద్యా సంవ త్సరానికి అన్ని స్కూల్స్ సిద్ధం చేస్తామని వెల్లడించారు. వైసీపీ నేతలు వాటిపైనా విమర్శలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. రాజకీయ లబ్ధికోసం, ఉనికి కోసం జగన్ అండ్ కో ఆరోపణలు చేస్తే చెడ్డవారిగా మిగిలిపోతారని హెచ్చరించారు. పరిశుభ్రతతో పాటు విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలకు తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెలిపారు. మంత్రి లోకేశ్ ఆలోచనలకు అనుగుణంగా నెల్లూరులో స్కూల్స్‌ను అభివృద్ధి చేస్తున్నామని మంత్రి నారాయణ పేర్కొన్నారు.

# సముద్రంలో మత్స్యకారుల గల్లంతు
# రెండో రోజు కొనసాగుతున్న గాలింపు చర్యలు

**విశాఖ :** తీరంలో గల్లంతైన మత్స్యకారుల కోసం ఇవాళ రెండో రోజు గాలింపు కొనసాగుతోంది. ఈనెల 1న విశాఖ ఫిషింగ్ హార్బర్ నుంచి ఏడుగురు మత్స్యకారులు వేటకు వెళ్లారు. శనివారం నాడు ప్రతికూల పరిస్థితులు, వర్షం, గాలి తీవ్రతకు తోడు అలల ఉధృతి పెరగడంతో వీరు ప్రయాణిస్తున్న బోటు ఒక్కసారిగా తిరగబడింది. ఈ ఘటనలో ఏడుగురు గల్లంతు కాగా ఆదివారం నాడు బోటు డ్రైవర్ కమ్ ఓనర్ కారి చిన్నను వాణిజ్య నౌక సిబ్బంది కాపాడారు. ఈరోజు చిన్నాను ఫిషింగ్ హార్బర్‌కు తీసుకురా నున్నారు. కారి చిన్న సమాచారం ఆధారంగా నేవీ, కోస్ట్ గార్డు సిబ్బంది సంయుక్తంగా గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. గల్లంతైన మత్స్యకారుల గాలింపును ఐజీ గోపీనాథ్‌జెట్టి సమీక్షించారు. సెర్చ్ అండ్ రెస్క్యూ ఆపరేషన్‌పై ఆయన సమీక్ష నిర్వహించా రు. సెర్చ్ అండ్ రెస్క్యూ ఆపరేషన్‌ను తీర భద్రత పోలీసు శాఖ పర్యవే క్షిస్తుంది. మరోవైపు అనకాపల్లి జిల్లా బంగార మ్మపాలెం తీరం వద్దకు ఓ మృతదేహం కొట్టుకొ చ్చింది. బోటు ప్రమాద మత్స్యకారుడి మృతదేహంగా స్థానికులు అనుమానిస్తున్నారు. మరోవైపు సముద్రంలో గల్లంతైన మత్స్యకారుల క్షేమ సమాచారం రాకపోవడతో కుటుంబ సభ్యులను తీవ్ర ఆవేదనకు గురిచేస్తోంది. ఎలాంటి స్పష్టమైన సమాచారం ఇవ్వడం



లేదంటూ వారు విశాఖ మేకనైజ్డ్ బోటు ఆపరేటర్స్ అసోసియేషన్ కార్యాలయంలో ఆందోళనకు దిగారు. తమ వారి ఆచూకీ తక్షణమే తెలపాలని బైఠాయించారు. గల్లంతైన ఆరుగురు మత్స్యకారుల భార్య, పిల్లలు, తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నా రు. సముద్రంలో ప్రమాదాలు జరిగినప్పుడు సమాచార మార్పిడి వేగంగా జరగాల్సి ఉన్నా అసోసియేషన్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితులున్నాయని వాపోయారు.అసలేం జరిగిదంటే : ఈ నెల ఒకటో తేదీ తెల్లవారుజామున విశాఖ ఫిషింగ్ హార్బర్ నుంచి 83వ నంబర్ బోటులో ఏడుగురు మత్స్యకారులు వేటకు వెళ్లారు. బోటు యజమాని కారె చిన్నతో పాటు సీతోడు, చిన్నయ్య, అప్పలరాజు, గరగయ్య, చిన్న అమ్మోరు, బండియ్య సముద్రంలోకి ప్రయాణమయ్యారు. శనివారం మధ్యాహ్నం వరకు వీరి వేట సవ్యంగానే సాగింది. తిరుగుప్రయాణంలో మాత్రం ప్రకృతే శత్రువుగా మారింది. చేపలరేవుకు కేవలం 10 మైళ్ల దూరంలో ఉండగా శనివారం మధ్యాహ్నం వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది.ప్రతికూల పరిస్థితులు, వర్షం, గాలి తీవ్రతకు తోడు అలల ఉధృతి పెరగడంతో మత్స్యకారుల బోటు ఒక్కసారిగా తిరగబడింది. ప్రాణాలు అరచేతిలో పెట్టుకున్న మత్స్యకారులంతా శనివారం రాత్రి 9 గంటల వరకూ బోల్తా పడిన బోటుపైనే ఉంటూ సహాయం కోసం ఎదురుచూశారు. దట్టమైన చీకటి కమ్ముకోవడంతో ఏం చేయాలో పాలుపోని స్థితిలో కళ్లెదుటే లక్షల విలువైన బోటు మునిగిపోతుంటే ప్రాణాలు దక్కించుకోవడానికి సముద్రంలోకి దూకి ఈత ప్రారంభించారు. ఆ సమయంలో పోర్టు యాంకరేజ్ పాయింట్ వద్ద ఉన్న యూనివర్స్ వెల్త్ అనే మర్చంట్ నౌక వారి కంటపడింది. ఎలాగోలా ఈదుకుంటూ వెళ్లి ఆ నౌక సిబ్బంది సహాయాన్ని అభ్యర్థించారు. వారు వెంటనే రక్షణ చర్యలు చేపట్టినా కేవలం బోటు యజమాని కారి చిన్న మాత్రమే సురక్షితంగా నౌకలోకి ఎక్కగలిగారు. మిగిలిన ఆరుగురు సముద్ర అలల ఉధృతికి కొట్టుకుపోయారు. ఆదివారం ఉదయం 7 గంటల నుంచి దాదాపు 12 గంటలకు పైగా సుదీర్ఘంగా సెర్చ్ ఆపరేషన్ సాగింది. కోస్ట్ గార్డుకు చెందిన కాకినాడ, విశాఖ నౌకలతో పాటు రెండు హెలికాప్టర్లు, రెండుబోట్లు గాలింపు చర్యల్లో పాల్గొన్నాయి. భీమునిపట్నం నుంచి పోర్టు యాంకరేజ్ మీదుగా గంగవరం, పూడిమడక తీరం వరకు గాలింపు కొనసాగింది. చివరిసారిగా వచ్చిన సిగ్నల్స్, బోటు ప్రయాణించిన దిశ ఆధారంగా అధికారులు శోధించారు.

# ప్రశ్న రావణ్‌కు 14 రోజుల రిమాండ్
# నెల్లూరు జైలుకు తరలింపు

ఉపా చట్టం కింద అరెస్టైన యూట్యూబర్ బచ్చులకూరి జోసెఫ్ అలియాస్ ప్రశ్న రావణ్‌కు గన్నవరం కోర్టు రిమాండ్ విధించింది. ఈ నెల 18 వరకు రిమాండ్ విధిస్తూ న్యాయమూర్తి తీర్పు ఇచ్చారు. అనంతరం రావణ్‌ను నెల్లూరు కేంద్ర కారాగారానికి తరలించారు. అటు కృష్ణా జిల్లా కృత్తివెన్నులో అతనిపై మరో కేసు నమోదైంది.మావోయిస్టు భావజాలాన్ని వ్యాప్తి చేసేలా, సాయుధ తిరుగుబాటును ప్రోత్సహి ంచేలా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారన్న ఫిర్యాదుపై బచ్చులకూరి జోసెఫ్ అలియాస్ ప్రశ్న రావణ్‌పై కృష్ణా జిల్లా గన్నవరం పోలీసులు కేసు నమోదు చేశారు. దేశ సార్వభౌమాధికారం, ఐక్యత, సమగ్రతకు భంగం కలిగిస్తూ దేశద్రోహానికి పాల్పడ్డారంటూ బీఎన్?ఎస్?లోని పలు సెక్షన్లు, చట్టవిరుద్ధ కార్యకలాపాల నిరోధక చట్టం-ఉపా సెక్షన్ల కింద ఆయనపై అభియోగాలు మోపారు. శనివారం అర్ధరాత్రి రావణ్‌ను అరెస్ట్ చేసి గన్నవరం పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.



ఆదివారం సాయంత్రం కోర్టులో ప్రవేశపెట్టగా న్యాయమూర్తి అతనికి 14 రోజుల రిమాండ్ విధించారు.బచ్చులకూరి జోసెఫ్ అలియాస్ రావ ణ్‌పై గన్నవరానికి చెందిన జనసేన నాయకుడు, రహదారుల అభివృద్ధి సంస్థ డైరెక్టర్ గరికపాటి శివశంకర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. రావణ్ తాను నిర్వహిస్తున్న ప్రశ్న అనే యూట్యూబ్ ఛానెల్‌లో నిషేధిత తీవ్రవాద సంస్థ సీపీఐ-మావోయిస్టును కీర్తిస్తూ ప్రజల్లోకి మావోయిస్టు భావజాలాన్ని తీసుకెళ్లేలా సాయుధ తిరుగుబాటును ప్రోత్సహిస్తూ ఓ వీడియో అప్‌లోడ్ చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. రావణ్ చర్యలు దేశ సార్వభౌమత్వం, ఐక్యత, సమగ్రత, భద్రతకు హానికరమని ఆందోళన వ్యక్తం చేశారు. అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, సంబంధిత ఎలక్ట్రానిక్ సాక్ష్యాలను భద్రపరచాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీని ఆధారంగా కేసు నమోదు చేసిన పోలీసులు, రావణ్‌ను అరెస్ట్ చేసి ఉపా కేసు నమోదు చేశారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై అనుచిత వ్యాఖ్యలకు సంబంధించి యూట్యూబర్ బచ్చులకూరి జోసెఫ్ అలియాస్ రావణ్‌పై మరో కేసు నమోదైంది. కృష్ణా జిల్లా పెడన నియోజకవర్గం కృత్తివెన్ను జనసైనికులు, పార్టీ మండల అధ్యక్షుడు ఒడుగు ప్రభాస్ రాజు ఫిర్యాదు మేరకు కృత్తివెన్ను పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేశారు.

# పేర్నినానిలా నేను పార్టీలు మారే అవకాశవాదిని కాదు



**అనంతపురం, జులై 6:** వైసీపీ నేత, మాజీ మంత్రి పేర్నినానిపై మంత్రి సత్యకుమార్ యాదవ్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. (సోమవారం) మీడియాతో మాట్లాడుతూ.. చెట్టు పేరు చెప్పుకొని కాయలు అమ్ముకునే వ్యక్తి పేర్ని నాని అని వ్యాఖ్యానించారు. 'నేను పార్టీలు మారే అవకాశవాదిని కాదు.. నాని అవకాశం కోసం పార్టీలు మారుతారు. నా రక్తంలోనే కషాయం ఉంది. ఒక మంత్రిగా ప్రభుత్వంపై విమర్శలు చేస్తే ఊరుకోను. జగన్‌ను నేను వ్యక్తిగతంగా ఎప్పుడూ తిట్టలేదు.. ఆయన వ్యతిరేక సిద్ధాంతాలపైనే మాట్లాడుతాను. సంకీర్ణ ప్రభుత్వంలో నేను మంత్రిని' అని చెప్పుకొచ్చా రు.జగన్ ఒక నిలకడ లేని మనిషి అంటూ మంత్రి వ్యాఖ్యానించారు. అమరావతి తొంద ర్లోనే పూర్తి అవుతుందన్నారు. రాజధానిపై జగన్ మాట్లాడటం చూస్తే అవగాహనా లోపం స్పష్టంగా కనిపిస్తోందన్నారు. కూటమి ప్రభుత్వ హయాంలో గవర్నమెంట్ ఆస్పత్రుల్లో మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు. కొన్ని చోట్ల మార్పు రావాల్సి ఉందని.. దానిపై కృషి చేస్తున్నామని చెప్పుకొచ్చారు. ప్రజల నుంచి వస్తున్న ప్రతి ఫిర్యాదుపైనా చర్యలు తీసుకుం టున్నామని సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు.

# ఏపీలో స్థానిక కేడర్ల పునర్వ్యవస్థీకరణ ప్రక్రియ మరింత వేగవంతం


**అమరావతి, జులై 6:** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల స్థానిక కేడర్లపై ప్రభుత్వం కీలక నిర్ణయం తీసు కుంది. ఉద్యోగుల స్థానిక కేడర్లలో పోస్టుల కేటాయింపునకు సంబంధించి మార్గదర్శకాలను విడుదల చేసింది. ఈ మేరకు జీవో ఎంఎస్ నం.46ను ప్రభుత్వం (సోమవారం) జారీ చేసింది. 2025 రాష్ట్రపతి ఉత్తర్వులకు అనుగుణంగా కేడర్ బలం నిర్ణయించే విధా నాన్ని జీవోలో స్పష్టంగా పేర్కొంది. వర్కింగ్ స్ట్రెంగ్త్ పంపిణీకి ప్రత్యేక మార్గదర్శకాలు జారీ చేసింది. రాష్ట్రంలోని 26 జిల్లాలు, 6 జోన్లు, 2 మల్టీ జోన్ల వారీగా పోస్టుల కేటాయింపు జరగనుంది. సేవల అవసరం, పరిపాలనా అవసరాల ఆధారంలో పోస్టుల పంపిణీ జరగాలని ప్రభుత్వం ఆదేశించింది. శాఖల వారీగా పోస్ట్ అలొకేషన్ రేషియో( రూపొంది ంచి, మండలాల వారీగా అందుబాటులో ఉన్న సేవల డేటాతో నిర్ణయించాలని ఆదేశించింది. అన్ని ప్రభుత్వ శాఖలు ప్రత్యేక ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్ ద్వారా తమ ప్రతిపాదనలను సమర్పించాలని ప్రభుత్వం సూచించింది. ఆపై, ఆర్థిక శాఖ



ఆమోదంతో తుది పోస్టుల కేటాయి ంపు ఉత్తర్వులు జారీ చేయనున్నట్లు జీవోలో పేర్కొంది. రాష్ట్ర సచివాలయం, హెడ్ ఆఫ్ డిపార్ట్‌మెంట్(హెచ్ఓడీ) కార్యాలయాలు, ఆల్ ఇండియా సర్వీసెస్ అధికారులు, న్యాయశాఖ పోస్టులు, అలాగే పబ్లిక్ సెక్టార్ సంస్థల పోస్టులకు ఈ మార్గదర్శకాలు వర్తించవని స్పష్టం చేసింది. మార్కాపురం, పోలవరం జిల్లా లకు తాత్కాలికంగా పోస్టుల కేటాయింపు నకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. సిబ్బంది కేటా యింపు ప్రక్రియ పూర్తయ్యే వరకు కొత్త పోస్టుల సృష్టిపై నిషేధం విధించింది.

# ప్రతి ప్రవాసాంధ్రుడు ఏపీకి ఒక బ్రాండ్ అంబాసిడర్

ఆంధ్రప్రదేశ్ ప్రగతి ప్రయాణంలో ప్రవాసాం ధ్రులే సిసలైన బ్రాండ్ అంబాసిడర్లని మంత్రి లోకేశ్ స్పష్టం చేశారు. కియా వంటి మరిన్ని విజయవంతమైన పారిశ్రామిక నమూనాలకు ఏపీ కేరాఫ్ అడ్రస్‌గా మారబోతుందని ధీమా వ్యక్తం చేశారు. వేగం, స్థిరత్వం, సేవలే పరమా వధిగా సాగుతున్న కూటమి ప్రభుత్వ '3-ఎస్' పాలనతో రాష్ట్రంలో పెట్టుబడుల విప్లవం రాబోతుందని దక్షిణ కొరియా పర్యటనలో విశ్వాసం వెలిబుచ్చారు. దక్షిణ కొరియా పర్యట నలో భాగంగా సియోల్‌లో తెలుగు డయాస్పొరా సమావేశంలో మంత్రి లోకేశ్ కీలక ప్రసంగం చేశారు. ప్రపంచవ్యాప్తంగా ఎక్కడచూసినా తెలు గువారి విజయకేతనం కనిపిస్తోందని కొనియా డారు. విదేశాల్లో ఉన్న ప్రతి ప్రవాసాంధ్రుడు ఏపీకి ఒక బ్రాండ్ అంబాసిడర్ అని వారు సాధించే ప్రతి విజయం మాతృభూమికి గర్వకారణమన్నారు. ఆంధ్రప్రదేశ్?లో ఉన్న పారదర్శక పాలనను, అపారమైన అవకాశాలను ప్రపంచానికి చాటిచెప్పాలని పిలుపునిచ్చారు. ప్రకృతి వనరుల కంటే కూడా కఠిన శ్రమ, ఆవిష్కరణలు, శాస్త్రీయ దృక్పథంతోనే దేశాలు వృద్ధి చెందుతాయని దక్షిణ కొరియా నిరూపిం చిందని లోకేశ్ పేర్కొన్నారు. అనంతపురంలో



అడుగుపెట్టిన కియా ప్లాంట్ పూర్తిస్థాయి ఆటోమొబైల్ ఎకోసిస్టమ్‌గా ఎదిగిందని గుర్తుచేశారు. రాబోయే రోజుల్లో మరిన్ని కొరియన్ కంపెనీలతో అలాంటి విజయగాథ లను లిఖిస్తామని లోకేశ్ ఆకాంక్షించారు. 'తెలుగు ప్రజలు ఎక్కడ ఉన్నా ఐక్యంగా ఉండాలన్నదే ప్రభుత్వ ఏకైక లక్ష్యం. అధికారంలో ఉన్నా లేకపోయినా, తెలుగు సమాజం కోసం కలిసి పనిచేయడమే మా ఉద్దేశం. ఈ ప్రయత్నంలో మనమందరం భాగస్వాములు కావాలి. మీరే మా బ్రాండ్ అంబాసిడర్లు. మన తెలుగు రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడానికి మనం కలిసి పనిచేయాలి. అన్ని రంగాలలోనూ తెలుగు ప్రజలు గర్వపడేలా చేయడమే మా పరమావధి. ప్రభుత్వం ఎప్పుడూ మీకు తోడుగా ఉంటుంది."- లోకేశ్, మంత్రివిద్యార్థులు గ్లోబల్ మార్కెట్‌లో పోటీ : సీఎం చంద్రబాబు నాయకత్వంలో ఏపీ సరికొత్త అభివృద్ధి దశలోకి అడుగుపెట్టిందని లోకేశ్ అన్నారు. గ్లోబల్ ఇన్వెస్టర్ల నమ్మకాన్ని గెలుచు కునేందుకు స్పీడ్, స్టెబిలిటీ, సర్వీస్ అనే '3ఎస్' మోడల్‌తో అభివృద్ధి దశలోకి అడుగుపెట్టిందని లోకేశ్ కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని వివరించారు. రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు అంతర్జాతీయస్థాయి నైపు ణ్యాలు అందించడమే ధ్యేయంగా విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తెస్తున్నట్లు తెలిపారు. సియోల్ నుంచి సిలికాన్ వ్యాలీ వరకు మన విద్యార్థులు గ్లోబల్ మార్కెట్‌లో పోటీపడేలా తీర్చిదిద్దుతున్నామని చెప్పారు.దక్షిణ కొరియాలో భారత రాయబారి గౌరంగలాల్ దాస్‌తో లోకేశ్ మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఇండియా సెమీకండక్టర్ మిషన్, ఏపీ ఎలక్ట్రానిక్స్ పాలసీ 4.0కు అనుగుణంగా శాంసంగ్, ఎల్జీ, ఎస్‌కే వంటి కొరియన్ చిప్ దిగ్గజాలు, ఎలక్ట్రానిక్స్ కంపెనీలు ఏపీకి వచ్చేలా సహకరించాలని కోరారు.ప్లగ్ అండ్ ప్లే టౌన్‌షిప్ ఏర్పాటు : కొరియన్ చిన్న, మధ్య తరహా పరిశ్రమల కోసం శ్రీసిటీలో ప్రత్యేక ప్లగ్ అండ్ ప్లే టౌన్‌షిప్ ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉన్నామని లోకేశ్ పేర్కొన్నారు. కొరియా అధ్యక్షుడు లీ జే మ్యుంగ్ భారత పర్యటన దృష్ట్యా ఏపీలో కొరియా ఎన్‌క్లేవ్ ఏర్పాటుకు ఉన్న అనుకూలతలను రాయబారికి, లోకేశ్ వివరించారు. ఏపీ తీరప్రాంతంలో గ్రీన్‌ఫీల్డ్ షిప్‌యార్డ్, బ్యాటరీ టెక్నాలజీస్, గ్రీన్ హైడ్రోజన్, ఏఐ రంగాల్లో కొరియా భాగస్వామ్యం కోరారు. అనంత పురంలో ఉన్న కియా మొబిస్ ఆటోమొబైల్ రంగాన్ని ఈవీ క్లస్టర్‌గా విస్తరించే అంశంపై రాయబారితో లోకేశ్ చర్చించారు. కొరియా కంపెనీలతో నిరంతరం సమన్వయం కోసం ప్రత్యేకంగా ఏపీ-కొరియా డెస్క్‌ను ఏర్పాటు చేయబోతున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ నెల 10న సియోల్‌లో జరిగే ఇన్వెస్టర్ రోడ్‌షోను విజయవంతం చేసి కీలకమైన జీ2జీ ఒప్పందాలు కుదిరేలా రాయబార కార్యాలయం చొరవ తీసుకోవాలని కోరారు.

# విద్యుత్ బస్సులు ఆర్టీసీ ద్వారానే కొనుగోలు చేపట్టాలి

ఉద్యోగుల సమస్యలపై ఆర్టీసీ ఐకాస నేతలు చర్చలు జరిపింది. ఏపీఎస్‌ఆర్టీసీ ఉద్యోగుల సంక్షేమం, ప్రైవేటీకరణ వ్యతిరేక పోరాటం, సంస్థ పరిరక్షణ కోసం ఆర్టీసీ ఐకాస ఇటీవల పలు డిమాండ్లతో కార్యాచరణను ముమ్మరం చేసింది. ఈడీ అడ్మిన్ బ్రహ్మానందరెడ్డి, ఈడీ ఇంజినీరింగ్ వర్మతో వివిధ అంశాలపై మాట్లాడారు. ఐకాస నేతలతో ఈడీ ఆపరేషన్స్ నాగేశ్వరరావు పలు కీలక అంశాల గురించి చర్చలు జరిపారు. అనంతరం స్పెషల్ సీఎస్?, ఎండీలకు ఈడీలు వివరాలను తెలిపారు. 30 డిమాండ్లు: విద్యుత్ బస్సుల కొనుగోలు ఆర్టీసీ




ద్వారానే చేపట్టాలని ప్రధాన డిమాండ్‌తో ఐకాస చర్చలు జరిపింది. ఆర్టీసీ సిబ్బందితోనే ఈ-బస్సుల నిర్వహణ చేయాలని డిమాండ్ చేస్తోంది. ప్రైవేట్ ఆపరేటర్లతో బస్సులు నడుపుతామంటే అంగీకరించలేమని ఉద్యోగ సంఘాలు తేల్చి చెప్పాయి. మరోవైపు 'స్త్రీ శక్తి' పథకానికి అవసరమైన మేర బస్సుల సంఖ్య పెంచాలని విజ్ఞప్తి చేసింది. స్త్రీ శక్తి పథకం వల్ల ప్రయాణికులు సంఖ్య బాగా పెరిగిందని, ఆర్టీసీకి రావాల్సిన బకాయిలు వసూలు చేసి బస్సులు కొనాలని సూచించారు. ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయటం సహా 30 డిమాండ్లను ఆర్టీసీ ఐకాస అధికారుల ముందుంచారు. ప్రకటించిన కార్యాచరణ ప్రకారం నిరసన కార్యక్రమాలుఉంటాయని ఉద్యోగ సంఘాలు స్పష్టం చేశాయి. ఆర్టీసీని ప్రైవేట్‌పరం చేయనివ్వం: తమ అజెండాపై ఇంకా స్పష్టత రాలేదని ఉద్యోగ సంఘాల కన్వీనర్ శ్రీనివాసరావు తెలిపారు. వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేలా కృషి చేస్తామన్నారు. ఆర్టీసీ ద్వారానే విద్యుత్ బస్సులు కొనాలని చెప్పగా దానిపై వారికి స్పష్టమైన హామీ ఇవ్వలేదన్నారు.

# ఏపీలో ఐపీఎస్ అధికారుల బదిలీ




**అమరావతి, జులై 6:** ఏపీలో పలువురు ఐపీఎస్ అధికారులు బదిలీ అయ్యారు. పలు జిల్లాలకు ఓఎస్డీలను, అదనపు ఎస్పీలను నియమిస్తూ కూటమి ప్రభుత్వం (సోమవారం) ఉత్తర్వులు జారీ చేసింది. బదిలీల్లో భాగంగా మార్కాపూర్ జిల్లా ఓఎస్డీ (అడ్మినిస్ట్రేషన్)గా నవ్ జ్యోతి మిశ్రాను నియమించారు. తూర్పుగోదావరి (రాజమండ్రి) అదనపు ఎస్పీ అడ్మిన్‌గా పాటిల్ దేవ్ రాజ్ మనీష్‌ను బదిలీ చేశారు. అలాగే మండా జావలి అల్ఫోన్స్‌ను పోలవరం జిల్లా ఓఎస్డీగా నియమించారు.అమరావతి ఓఎస్డీ లా అండ్ ఆర్డర్‌గా మనోజ్ రామనాథ్ హెగ్డేను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. రోహిత్ కుమార్ చౌదరికి పల్నాడు జిల్లా అదనపు ఎస్పీగా పోస్టింగ్ ఇచ్చారు. నంద్యాల అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్‌గా (ఏఎస్పీ) సుస్మితను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పరిపాలనా అవసరాల దృష్ట్యా ఈ బదిలీలు చేపట్టినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి.

TO-DAY TELANGANA Telugu News Paper
టుడే తెలంగాణ
తెలుగు దినపత్రిక నిజం మా నైజం

# 'భారత్ యాక్ట్ ఈస్ట్ విధానం మరింత బలోపేతం మూడు దేశాల పర్యటనకు ప్రధాని మోదీ




**న్యూ ఢిల్లీ :** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సోమవారం మూడు దేశాల విదేశీ పర్యటనకు బయలు దేరారు. జులై 6 నుంచి 11 వరకు ఇండో నేషియా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ దేశాల్లో ఆయన పర్యటించనున్నారు. ఈ పర్యటనతో భారత్ 'యాక్ట్ ఈస్ట్' విధానం, 'మహాసాగర్' విజన్‌తో పాటు స్వేచ్ఛాయుత, సమ్మిళిత ఇండో–పసిఫిక్ ప్రాంతానికి భారత్ కట్టుబా టును మరింత బలోపేతం చేస్తుందని ప్రధాని మోదీ తెలిపారు. తన పర్యటనకు ముందు ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. మొదటి విడత ఇండోనేషియాలో ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంతో ఆహ్వానం మేరకు ప్రధాని మోదీ జులై 6 నుంచి 8 వరకు అక్కడ పర్యటించనున్నారు. 2018లో తన తొలి ఇండోనేషియా పర్యటన సందర్భంగా ఇరు దేశాలు సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని ఏర్పరచుకున్నాయని మోదీ గుర్తుచేశారు. అనంతరం 2025 గణతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా ప్రబోవో భారత్‌కు రావడం రెండు దేశాల సంబంధాలకు కొత్త ఊపునిచ్చిందన్నారు. ఈ పర్యటనలో ఇరు దేశాల మధ్య వ్యూహాత్మక, ఆర్థిక, సాంస్కృతిక సంబంధాలను మరింత బలోపేతం చేసే అంశాలపై చర్చలు జరగనున్నాయి. అలాగే ఇండోనేషియాలోని ప్రవాస భారతీయులతో మోదీ సమావేశం కానున్నారు. యోగ్యకర్తలోని ప్రసిద్ధ ప్రంబనన్ ఆలయ సముదాయాన్ని అధ్యక్షుడు ప్రబోవోతో కలిసి సందర్శించనున్నారు. ఆస్ట్రేలియాలో ద్వైపాక్షిక చర్చలుఇండోనేషియా పర్యటన అనంతరం ఆస్ట్రేలియా ప్రధాన మంత్రి ఆంథోనీ అల్బనీస్ ఆహ్వానం మేరకు ప్రధాని మోదీ ఆ దేశానికి వెళ్లనున్నారు. జులై 8,9 తేదీల్లో అక్కడ పర్యటించనున్నారు. ఈ సందర్భంగా ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్‌తో సమావేశమై రక్షణ, భద్రత, వాణిజ్యం, పెట్టుబడులు, విద్య, నైపుణ్యాల మార్పిడి, ప్రజల మధ్య సంబంధాలపై చర్చించనున్నారు. అలాగే అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలు, కీలక టెక్నాలజీలు, క్రీడలు, క్రీడా శాస్త్రం వంటి రంగాల్లో సహకారాన్ని మరి ంత విస్తరించే అంశాలు కూడా చర్చకు వచ్చే అవకాశం ఉంది. మెల్‌బోర్న్‌లో భారతీయ ప్రవాసులతో కూడా ప్రధాని ప్రత్యేకంగా సమావేశమవుతారు. చివరి విడత న్యూజిలాండ్‌లోపర్యటన చివరి దశలో ప్రధాని మోదీ న్యూజిలాండ్‌లోని ఆక్లాండ్‌ను సందర్శించనున్నారు. 10,11 తేదీల్లో అక్కడే ఉంటూ ఆ దేశ ప్రధాని క్రిస్టోఫర్ లక్సన్‌తో సమావేశమై ద్వైపాక్షిక సంబంధాల పురోగతిపై సమీక్షించనున్నారు. ఈ ఏడాది మార్చిలో లక్సన్ భారత్ పర్యటన అనంతరం ఇరు దేశాల సంబంధాలు మరింత బలపడిన నేపథ్యంలో తాజా భేటీకి ప్రాధాన్యం ఏర్పడింది. ఇరు దేశాల మధ్య ఆర్థిక, వాణిజ్య, వ్యాపార సంబంధాలను మరింత విస్తరించడంతో పాటు స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్‌టీఏ) అమలుపై కూడా చర్చలు జరిగే అవకాశం ఉంది. ప్రవాస భారతీయులతో భేటీమూడు దేశాల్లోనూ భారతీయ మూలాల ప్రజలతో ప్రధాని మోదీ సమావేశం కానున్నారు. వివిధ రంగాల్లో విశేషంగా రాణిస్తున్న ప్రవాస భారతీయులు భారత్‌కు, ఆయా దేశాలకు మధ్య వారధిగా నిలుస్తున్నారని ప్రధాని పేర్కొన్నారు. వారితో సమావేశం కావడం పట్ల తాను ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు తెలిపారు. దృష్టికోణానికి కూడా ప్రధాని ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వనున్నారు. ఇండో–పసిఫిక్ ప్రాంతంలో శాంతి, భద్రత, సమగ్ర అభివృద్ధి, సముద్ర సహకారం, ప్రాంతీయ స్థిరత్వాన్ని మరింత బలోపేతం చేసే అంశాలపై మూడు దేశాల నాయకులతో చర్చలు జరపనున్నట్లు వెల్లడించారు. భారత్ విదేశాంగ విధానంలో 'యాక్ట్ ఈస్ట్' వ్యూహాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడంలో ఈ మూడు దేశాల పర్యటన కీలక మైలురాయిగా నిలుస్తుందని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది.

# తాజ్ మహల్ వివాదం.. కేంద్రం, ఏఎస్ఐకు హైకోర్టు నోటీసులు.



**ఉత్తర్‌ప్రదేశ్:** తాజ్ మహల్ వివాదానికి సంబంధించి అలహాబాద్ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. 'తేజో మహాలయ' పిటిషన్‌పై కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయాలని కేంద్ర ప్రభుత్వం, ఆర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా ు నోటీసులు జారీ చేసింది. ఈ కేసులో నాలుగో ప్రతివాది పంకజ్ కుమార్ వర్మాకు కూడా నోటీసులు పంపింది. తాజ్ మహల్ ప్రాంగణంలో శివాలయం ఉందని పేర్కొంటూ అలహాబాద్ హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలైంది. 'అగ్రేశ్వర్ మహాదేవ్ నాగనాథేశ్వర్ తేజో మహాలయ' ఆలయానికి సంబంధించిన అంశంపై హిందూ పక్షం కోర్టును ఆశ్రయించి ంది. ఈ నేపథ్యంలో తాజ్ మహల్ లోపల సర్వే నిర్వహించేందుకు, ఫొటోగ్రఫీకి అనుమతి ఇవ్వాలని పిటిషనర్లు కోర్టును కోరారు. ఇంతకు ముందు ఇదే కేసులో సర్వే నిర్వహించాలన్న విజ్ఞప్తిని ఆగ్రా జిల్లా కోర్టు తిరస్కరించింది. దీంతో ఆ తీర్పును సవాల్ చేస్తూ న్యాయవాది హరి శంకర్ జైన్.. అలహాబాద్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన జస్టిస్ రోహిత్ రంజన్ అగర్వాల్ ధర్మాసనం కేంద్ర ప్రభుత్వం, ఏఎస్ఐ నుంచి వివరణ కోరింది. కేంద్ర ప్రభుత్వం, ఏఎస్ఐ దాఖలు చేసే కౌంటర్ అఫిడవిట్ల ఆధారంగా తాజ్ మహల్‌లో సర్వేకు అనుమతి ఇవ్వాలా? లేదా? అనే అంశంపై అలహాబాద్ హైకోర్టు నిర్ణయం తీసుకోనుంది.

# 600 డ్రోన్లతో ఉక్రెయిన్ అటాక్.. తిప్పికొట్టిన రష్యా



**మాస్కో:** ఉక్రెయిన్ విస్తృత స్థాయిలో రష్యాపై డ్రోన్ దాడి చేసింది. సుమారు 600 డ్రోన్లతో అటాక్ చేసినట్లు రష్యా రక్షణ శాఖ పేర్కొన్నది. అయితే తమ వైమానిక రక్షణ దళం ఆ డ్రోన్లను కూల్చివేసినట్లు మాస్కోలోని రష్యా రక్షణ శాఖ పేర్కొన్నది. సుమారు 20 ప్రాంతాల్లో ఎలక్ట్రానిక్ పద్ధతుల్లో ఆ డ్రోన్లను నేలకూల్చినట్లు రష్యా వెల్లడించింది. మాస్కో, లెనిన్‌గ్రాడ్, క్రస్నోడార్, బెల్‌గోరోడ్, సమరా, వోల్గోగ్రాడ్ , క్రిమియా, అజోవ్ సముద్రంపై ఆ అటాక్ జరిగింది. మాస్కో మీదకు వచ్చిన సుమారు 11 యూఏవీలను కూల్చివేసినట్లు ఆ నగర మేయర్ సెర్గీ సోబియానియన్ తెలిపారు. డ్రోన్ల దాడి వల్ల క్రిమియాలో బ్లాకౌట్ ఏర్పడింది. స్థానిక ఎలక్ట్రిక్ గ్రిడ్ ఆపరేటర్ దెబ్బతిన్నది. హై వోల్టేజ్ నెట్వర్క్‌ను టార్గెట్ చేయడం వల్ల అన్ని నగరాలు, జిల్లాలో విద్యుత్తు సరఫరా నిలిచిపోయింది. సుదీర్ఘ దూరం ప్రయాణించే యూఏవీలతో ఇంధన కేంద్రాలను కీవ్ టార్గెట్ చేసినట్లు రష్యా చెప్పింది. ఉక్రెయిన్ డ్రోన్ దాడి వల్ల.. సెయింట్ పీటర్స్‌బర్గ్‌లో ఉన్న పోర్టు దెబ్బతిన్నది. అక్కడున్న ఆయిల్ కంపెనీ నుంచి నల్లటి పొగ వ్యాపిస్తున్నది. సమీపంలో ఉన్న మిలిటరీ టార్గెట్లను కూడా ధ్వంసం చేసినట్లు ఉక్రెయిన్ చెప్పింది. రాజధాని మాస్కోపైనే సుమారు 200 డ్రోన్లతో దాడి జరిగి ఉంటుందని అంచనా వేస్తున్నారు. రష్యాలో చాలా సుదూర ప్రాంతాల్లో ఉన్న ఆయిల్ కంపెనీ కేంద్రాలపై కూడా ఉక్రెయిన్ దాడి చేయడం గమనార్హం. ఉక్రెయిన్ తాజా డ్రోన్ దాడులతో.. రష్యాలో కొత్త తరహా యుద్ధం మొదలైంది. మీడియం రేంజ్ డ్రోన్లతో రష్యా లాజిస్టిక్స్‌ను ఉక్రెయిన్ క్రమంగా టార్గెట్ చేస్తోంది. క్రిమియాలో ఇంధన కొరత ఏర్పడడంతో ఎమర్జెన్సీ ప్రకటించారు.

# విక్రమ్-1 ద్వారా నింగిలోకి సారాభాయ్, సీవీ రామన్, అబ్దుల్ కలాం




**న్యూఢిల్లీ:** స్కైరూట్ సంస్థకు చెందిన విక్రమ్–1 తొలి ఆర్బిటల్ ప్రయోగం ద్వారా ప్రముఖ భారతీయ శాస్త్రవేత్తలు సీవీ రామన్, విక్రమ్ సారాభాయ్, అబ్దుల్ కలాం సూక్ష్మ బంగారు ప్రతిమలు నింగి లోకి పంపనున్నారు. భవిష్యత్తులో వాణిజ్య కార్య కలాపాలను కొనసాగించడమే లక్ష్యంగా చేపడు తున్న ఈ మిషన్ ద్వారా కీలక ఉపగ్రహ ఉపకర ణాలు (పెలోడ్లు), బోర్డు వ్యవస్థల పనితీరును పరీక్షించనున్నారు. భారత శాస్త్రవేత్తలకు నివాళిభారతదేశానికి చెందిన ప్రైవేట్ స్పేస్–టెక్ స్టార్టప్ అయిన 'స్కైరూట్ ఏరోస్పేస్' ఈ నెల చివర్లో శ్రీహరికోటలోని సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి విక్రమ్‌ల –1 రాకెట్ నింగిలోకి పంపించడానికి సిద్ధమవుతోంది. ఇందులో నోబెల్ విజేత సీవీ రామన్?, భారత అంతరిక్ష రంగానికి మార్గదర్శకుడైన డాక్టర్ విక్రమ్ సారాభాయ్, మాజీ రాష్ట్రపతి డాక్టర్ అబ్దుల కలాంకు నివాళిగా నిర్మించిన సూక్ష్మ ప్రతిమలను ఈ రాకెట్ ద్వారా నింగిలోకి తీసుకెళ్లనున్నారు. స్కైరూట్ కంపెనీ 'మిషన్ ఆగమన్' పేరుతో విక్రమ్?–1 రాకెట్?ను రూపొందించింది. దీనిని భూకక్ష్యలో ప్రవేశపెట్టి, రాకెట్ పనితీరును పరీక్షించను న్నారు. ఈ రాకెట్‌లో భారత్‌తో సహా విదేశీ కంపెనీలు తయారు చేసిన వివిధ పరికరాలను, వస్తువులను అంతరిక్షంలోకి పంపనున్నారు. ఇందులో అత్యంత ప్రత్యేకమైనది అజయ్ కుమార్? మత్తెవాడ అనే కళాకారుడు తయారు చేసిన సూక్ష్మ కళాఖండం. 18 క్యారెట్ల బంగారంతో ఒక చిన్న రాకెట్ బొమ్మ చేసి, దానిపై సీవీ రామన్?, విక్రమ్ సారాభాయ్, అబ్దుల్ కలాం బొమ్మలను చెక్కారు. ప్రతి బొమ్మ ఒక బియ్యపు గింజ అంటే చాలా చిన్నదిగా ఉంటుంది. అంతరిక్షంలోని వెళ్తున్న అతి చిన్న కళాఖండాలలో ఇది ఒకటి. దీనితోపాటు కాస్మోస డైమండ్స్ కంపెనీకి చెందిన 'కాస్మిక్ బ్లూమ్' అనే మరో కళాఖండాన్ని కూడా ఈ రాకెట్ ద్వారా నింగిలోకి పంపనున్నారు. ఇది రాకెట్ ప్రయోగాల్లో సైన్స్, ఆర్ట్‌ల రెండూ కలిసి పనిచేస్తున్నట్లు చూపుతోంది. విక్రమ్–లో తీసుకెళ్తున్న ముఖ్యమైన పరికరా లుఈ మిషన్‌లో కొత్త స్పేస్ టెక్నాలజీలను పరీక్షించను న్నారు. గ్రహా స్పేస్?కు చెందిన 'సోలారస్ ఎస్3' ఉపగ్రహం, కాస్మోసర్వ్ స్పేస్‌కు చెందిన 'ఎంబ్రేస్' అనే రోబోటిక్ హ్యాండ్ (ఇది అంతరిక్షంలో రిపేర్లు చేయడానికి ఉపయోగపడుతుంది), జర్మనీకి చెందిన డిక్యూబ్డ్ కంపెనీకి చెందిన ఆర్బిటల్ టెక్నాలజీ డెమాన్‌స్ట్రేటర్ ఉన్నాయి. ఇక స్కైరూట్ స్వయంగా తయారు చేసిన స్కోప్? ఉపగ్రహం (ఇది రాకెట్ ప్రయాణ సమాచారాన్ని సేకరిస్తుంది) కూడా ఈ లిస్టులో ఉంది. ఈ ప్రయోగం ముఖ్య లక్ష్యం ఇదే!రాకెట్ నిజంగా అంతరిక్షంలోకి వెళ్లినప్పుడు ఎలా పనిచేస్తుందో చూడడమే ఈ ప్రయోగ ముఖ్య లక్ష్యం. ఈ ప్రయోగం ద్వారా వచ్చిన సమాచారం ఆధారంగా భవిష్యత్తులో వాణిజ్య ఉపగ్రహాలను పంపడానికి రాకెట్‌ను సిద్ధం చేస్తారు. "ఈ విక్రమ్?–1 ప్రయోగం జరిగినప్పటి నుంచి పైకి వెళ్లే ప్రతి దశలోనూ ఈ రాకెట్ ఎలా పనిచేస్తుందో మేము అర్థం చేసుకోవాలని అనుకుంటున్నాం. ఈ డేటాను భూమిపై చేసే పరీక్షల ద్వారా పూర్తిగా పునఃసృష్టించలేము. మేము నమ్మకమైన, అధిక–వేగవంతమైన వాణిజ్య ఉపగ్రహాలను నిర్మించాలని అనుకుంటున్నాం. కనుక ఈ డేటా మా డిజైన్‌లను రూపొందించుకోవడానికి మార్గనిర్దేశం చేస్తుంది. ఆగమన్? అని పిలిచే ఈ మిషన్– ప్రొపల్షన్, స్టేజ్ సెపరేషన్, గైడెన్స్, నావిగేషన్ కంట్రోల్ సహా మొత్తం వాహన పనితీరుకు సంబంధించిన కీలకమైన డేటాను సేకరిస్తుంది" అని స్కైరూట్ ఏరోస్పేస్ సహ వ్యవస్థాపకుడు, సీఈఓ పవన్ కుమార్ చందన పేర్కొన్నారు.

# 'నెతన్యాహు వ్యాఖ్యలపై మోదీ మౌనం దేశ నాగరికత, విలువలకే తీరని ద్రోహం'



**న్యూఢిల్లీ:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై కాంగ్రెస్ మరోసారి తీవ్రస్థాయిలో విరుచుకుపడింది. ఇజ్రాయెల్ చర్యలపై "స్వయం ప్రకటిత, అవా ర్డుల కోసం ఆరాటపడే విశ్వగురువు" వహిస్తున్న మౌనం దేశ నాగరికత, విలువలకే తీరని ద్రోహ మని విమర్శించింది. ఇది ఎంతమాత్రం ఆమో దయోగ్యం మండిపడింది. అమెరికా వైస్ ప్రెసి డెంట్ జే.డీ. వాన్స్ చేసిన వ్యాఖ్యలకు కౌం టర్‌గా ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్? నెత న్యాహు భారత్ మద్దతును ప్రస్తావించారు. దీనిపై కాంగ్రెస్ పార్టీ సోమవారం ఈ మేరకు వ్యాఖ్యానిస్తూ, తీవ్ర విమర్శలు గుప్పించింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ ఒక ప్రకటన విడుదల చేశారు. "నెతన్యాహు చేసిన వ్యాఖ్యలు తప్పు. నిస్సందే హంగా ఇజ్రాయెల్, మోదీ సామ్రాజ్యంలో అంతర్భాగంగా ఉంది. అయితే, గాజాలో పిల్లలను కూడా వదలకుండా సాగుతున్న మరణకాండ, వెస్ట్ బ్యాంక్‌లో పాలస్తీనియన్లను బలవంతంగా తొలగించి స్థానభ్రంశం చేయడం, ఇరాన్‌పై వైమానిక దాడులు, దక్షిణ లెబనాన్?లో క్రూరమైన సైనిక చర్యలను కోట్ల మంది భారతీయులు తీవ్రంగా ఖండిస్తున్నారు. ఇవన్నీ మానవత్వంపైనే జరుగుతున్న దాడులు."అంతకుముందు, భారత్ నుంచి తమకు మద్దతు ఉందని నెతన్యాహు పేర్కొన్నా రు. అమెరికా– ఇరాన్ శాంతి చర్చల్ని ఇజ్రా యెల్ గౌరవించాలని, యావత్ ప్రపంచంలో శక్తిమంతమైన అమెరికా మద్దతు మాత్రమే ఇజ్రాయెల్‌కు ఉందని ఉపాధ్యక్షుడు జె.డి.వాన్స్ చేసిన వ్యాఖ్యలను నెతన్యాహు తిప్పి కొట్టారు. తమకు అనేక దేశాల అండ ఉందని, అందులో చిన్న దేశమైన ఇండియా కూడా ఉందని స్పష్టం చేశారు. అలాగే, ఫేస్‌బుక్‌లోనూ తనకు మద్దతు ఉందని తెలిపారు. అంతేకాదు, తమ దేశంలోని అగ్రశ్రేణి సైబర్ భద్రత నిపుణుల సాయాన్ని అనేక దేశాలు కోరుతుంటాయని, చాలా దేశాల నేతలు ఫోన్ చేసి, వారి సమస్యలు చెప్పి ఏఐ, సైబర్ నిపుణుల చేయూతను కోరుతుంటారని పేర్కొన్నారు. అయితే, ప్రపంచంలో సైబర్ రంగంలో ఇజ్రాయెల్ రెండోస్థానంలో ఉందని, తమ సాంకేతికత ఎంతో మేలైనదని ఆయన స్పష్టం చేశారు. ఇదిలా ఉండగా, అమెరికా– ఇరాన్ మధ్య జరుగుతున్న శాంతి చర్చలను ఇజ్రాయెల్ గౌరవించాలని జే. డీ. వాన్స్ గత నెలలో వైట్ హౌస్ ప్రెస్ మీట్‌లో తెలిపారు. అయితే, ట్రంప్ ప్రభుత్వ ఒప్పందాలపై ఇజ్రాయెల్ నేతలు అభ్యంతరం వ్యక్తం చేయడంపై వాన్స్? స్పందించారు. "నేనే గనుక ఇజ్రాయెల్ మంత్రి వర్గంలో ఉంటే, ప్రపంచంలో మాకున్న ఏకైక శక్తిమంతమైన మిత్రదేశం (అమెరికా) పై ఇలాంటి విమర్శలు చేసేవాడిని కాదు" అని వ్యాఖ్యానించారు. మరోవైపు, కేంద్ర రవాణా మంత్రిత్వ శాఖ తీసుకువచ్చిన కొత్త నిబంధనలు ఉన్న ఒక స్థానిక వాహన నిర్మాణ వర్క్‌షాప్‌ను సందర్శించిన ఆయన, అక్కడి కార్మికులతో ముచ్చటించారు. ఇందుకు సంబంధించిన వీడియోను సామాజిక మాధ్యమాల్లో పంచుకున్నారు. మోదీ ప్రభుత్వ విధానాలు కేవలం బడా పారిశ్రామికవేత్తలకే అనుకూలంగా ఉన్నాయని, 'మేక్ ఇన్ ఇండియా', 'వోకల్ ఫర్ లోకల్' అనేవి కేవలం నినాదాలుగానే మిగిలిపోయాయని రాహుల్ గాంధీ విమర్శించారు.

# పెహల్గామ్ ఉగ్రదాడి.. ఎన్ఐఏ ఛార్జ్‌షీట్‌లో లష్కరే చీఫ్ హాఫీజ్ సయీద్ పేరు



**న్యూఢిల్లీ:** జమ్మూకశ్మీర్‌లోని పెహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడి ఘటనకు సంబంధించిన దర్యాప్తులో కీలక అడుగు పడింది. ఆ కేసులో జాతీయ దర్యాప్తు సంస్థ ఎన్ఐఏ కీలక నిందితుల పేర్లను తన ఛార్జ్‌షీట్‌లో చేర్చింది. పాకిస్థాన్‌కు చెందిన లష్కరే తోయిబా, ద రెసిస్టెన్స్ ఫ్రంట్ వ్యవస్థాపకుడు హాఫీజ్ సయీద్ పేరును కూడా ఆ ఛార్జ్‌షీట్‌లో చేర్చారు. జమ్మూలోని ఎన్ఐఏ స్పెషల్ కోర్టులో ఇవాళ సప్లిమెంటరీ ఛార్జ్‌షీట్‌ను దాఖలు చేశారు. భారతీయ న్యాయ సంహితలోని సెక్షన్లు, యూఏపీఏ చట్టం ప్రకారం హాఫీజ్‌పై నేరాభియోగం నమోదు చేశారు. భారత్‌పై యుద్ధం చేపట్టేందుకు రెచ్చగొట్టినట్లు కూడా శిక్షా స్మృతి కింద కేసు బుక్ చేశారు. కుట్రకు పాల్పడినట్లు ఛార్జ్‌షీట్‌లో ఆరోపించారు. 1597 పేజీలతో కూడిన ఛార్జ్‌షీట్‌ను గతంలో ఎన్ఐఏ తయారు చేసింది. అయితే పాకిస్థాన్‌కు చెందిన హాఫీజ్ కుట్రపన్నినట్లు వివరాల్లో వెల్లడించారు. శాస్త్రీయపద్ధతిలో దర్యాప్తు చేపట్టిన తర్వాత ఎన్ఐఏ ఈ కేసులో దానికి సంబందించిన ఆధారాలను సేకరించినట్లు తెలిసింది. 2025 డిసెంబర్ 15వ తేదీన నమోదు చేసిన ఛార్ఝు షీట్‌లో పాకిస్తాన్ ఉగ్రవాది సాజిద్ జాట్ పేరు కూడా ఉన్నది. ఇక 2025 జూలైలో జరిగిన ఆపరేన్ మహాదేవ్‌లో ముగ్గురు ఉగ్రవాదులు హతమయ్యారు. మరో ఇద్దరు నిందితులను అరెస్టు చేశారు. పెహల్గామ్ ఉగ్రదాడి ప్లానింగ్, అమలు మొత్తం లష్కరే, టీఆర్ఎఫ్ ఉగ్ర సంస్థ ఆధ్వర్యంలో జరిగినట్లు ఛార్జ్‌షీట్‌లో పేర్కొన్నారు. 2025 ఏప్రిల్ 22వ తేదీన జమ్మూకశ్మీర్‌లోని పెహల్గామ్‌లో పాక్ ఉగ్రవాదులు మతం పేరు అడిగి మరీ కాల్పులకు పాల్పడిన విషయం తెలిసిందే.

# పశ్చిమ బెంగాల్‌లో రాజ్యసభ ఉప ఎన్నికలు.. షెడ్యూల్ విడుదల చేసిన ఈసీ



**కోల్‌కతా, జులై 6:** పశ్చిమ బెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్ ఎంపీల రాజీనామాలతో మూడు రాజ్యసభ స్థానాలకు ఖాళీలు ఏర్పడ్డ సంగతి తెలిసిందే. ఎంపీలు సుఖేందు శేఖర్ రాయ్, సుస్మితా దేవ్, ప్రకాష్ చిక్ బారైక్ రాజీనామాలతో ఈ ఖాళీలు ఏర్పడ్డాయి. భారత ఎన్నికల సంఘం ఈ మూడు రాజ్యసభ స్థానాలకు సంబంధించి ఉప ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేసింది. జులై 24వ తేదీన మూడు స్థానాలకు ఉప ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపింది. జులై 7వ తేదీన నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు వెల్లడించింది. నామినేషన్ల సమర్పణకు జులై 14 ఆఖరి తేదీ అని పేర్కొంది. ఎన్నికల సంఘం మూడు ఖాళీలను విడివిడిగా పరిగణిస్తూ ప్రత్యేకంగా నోటిఫికేషన్లు జారీ చేసి, పోలింగ్ నిర్వహించనుంది. జులై 24వ తేదీన ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరగనుంది. బ్యాలెట్ పేపర్‌పై ఓటు వేయడానికి రిటర్నింగ్ అధికారి ఇచ్చే ఎన్నికల సంఘం తెలిపింది. ఇక, అదే రోజు సాయంత్రం 5 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభంకానుంది. ఓట్ల లెక్కింపు పూర్తైన వెంటనే ఫలితాలు వెల్లడించనున్నారు.

# ఇన్‌ఫ్రామ్యాన్' అదృశ్యమయ్యాడు'- ముంబయి భారీ వర్షాలపై విపక్షాల ఫైర్- రెడ్ అలర్ట్ జారీ



**మహారాష్ట్ర:** మహారాష్ట్రలో భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలను రక్షించడంలో ప్రభుత్వం విఫలమైందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. 'ఇన్‌ఫ్రామ్యాన్' అదృశ్యమయ్యాడని నినాదాలు చేస్తూ ప్రతిపక్ష శాసనసభ్యులు సోమవారం ముంబయిలోని విధాన భవన్ మెట్లపై నిరసన చేపట్టారు. గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు ముంబయి సహా రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల్లో శిథిలమవుతున్న మౌలిక సదుపాయాలను బయటపెట్టాయని అన్నారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులు సతేజ్ పాటిల్, విజయ్ వడెట్టివార్, శివసేన (యూబీటీ) ఎమ్మెల్సీ అంబాదాస్ దాన్వే, ఇతర ప్రతిపక్ష సభ్యులు ఈ ప్రదర్శనలో పాల్గొన్నారు. శాసనసభ్యులు, ఎవరి పేర్లనూ ప్రస్తావి ం చకుండానే "ఇన్‌ఫ్రామాన్" అదృశ్య మయ్యాడని నినాదాలు చేశారు. అలాగే, విఫలమైన మౌలిక సదుపా యాల కారణ ంగా ప్రభుత్వం ముంబయి వాసుల ప్రాణాలను ప్రమాదంలోకి నెడుతోందని ఆరోపించారు. మహారాష్ట్రను భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ముంబయి, ఠాణే, రాయ్‌గఢ్ ప్రాంతాల్లో ఇప్పటికే రెడ్ అలర్ట్ జారీ చేసింది. భారీ వర్షాలకు ముంబయి– పుణే ఎక్స్‌ప్రెస్ రహదారిపై కొండచరియలు విరిగిపడి ట్రాఫిక్ మళ్లించాల్సి వచ్చిభారీ వర్షాలకు ముంబయి–పుణే ఎక్స్‌ప్రెస్ ంది. ఖోపోలి–కుస్‌గావ్ మిస్సింగ్ లింక్ అలైన్‌మెంట్‌లో టన్నెల్–2 ఎగ్జిట్ సమీపంలో కొండచరియలు విరిగిపడగా ఆ మార్గంలో ట్రాఫిక్‌ను అధికారులు మళ్లించారు.

# సంపాదకీయం



## హోటళ్లపై కఠిన చర్యలు తీసుకోవాలి

కుళ్లిన ఆహార పదార్థాలు, బొద్దింకలు, చెత్తా చెదారం నిండిన కిచెన్, కాలం చెల్లిన ఆహార పదార్థాలు, ఇలా ఒక్కటేమిటీ అన్నీ కంపే. ఇటీవలి కాలంలో తెలంగాణ రాజధాని ఘనత వహించిన హైదరాబాద్‌లో వరుస దాడుల్లో మన హోటళ్ల బండారం బయటపడింది. ఆకలితో నకనకలాడుతున్న వారంతా ఆవురావురుమని తింటున్న ఆహారపదార్థాలు కుళ్లిన, కాలం చెల్లిన పదార్థాలతో తయారు చేస్తున్నారని అధికారులు బయట పెట్టారు. ఎంతో నమ్మకంతో హోటల్‌కు వెళ్లిన వారికి ఇలాంటి తిండి పెడుతూ కోట్లు వెనకేసుకుంటున్న హోటళ్లను మూసేయాల్సిందే. వారిని వెనక ఉండి నడిపిస్తున్న రాజకీయ నాయకుల భరతం పట్టాల్సిందే.ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న వారిని అస్సలు వదలకూడదు. ఎందుకంటే వీరి వండివారుస్తున్న తిండి వల్ల ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారు. కొత్త కొత్త జబ్బులు కొని తెచ్చుకుంటున్నారు. ఇవన్నీ గుర్తించి ఇలాంటి హోటల్ వాళ్లపై కఠిన చర్యలు తీసుకుంటే తప్ప హైదరాబాద్ పరువు కాపాడుకోలేం. ఇటీవల నగరరంలో వరుసగా ఫుడ్ సేఫ్టీ అధికారులు దాడులు చేసి వందల కేసులు నమోదు చేశారు. ప్రఖ్యాత హోటళ్లలోనే కంపు కొట్టేలా కిచెన్‌లు ఉంటున్నాయి. కుళ్లిన మాంసాన్ని ఫ్రీజర్‌లో పెట్టి వండి మన ముఖాన పడేస్తున్నారు. ఇకపోతే మేక మాంసంలో ఎద్దుమాసం కలిపి అమ్ముతున్న వారు హోటళ్లకు కూడా దానిని సరఫరా చేస్తున్నారు. ఇవన్నీ చూస్తుంటే హైదరాబాద్ హోటళ్లు అంటేనే భయమేసేలా దారుణమైన పరిస్థితి తయారయ్యింది. కొంతకాలం పాటు ఎవకవరు కూడా హోటల్‌కు వెళ్లకుండా ఉంటే వారు దారికొచ్చేలా ఉన్నారు. ప్ర.ంలో హైదరాబాద్ అంటే ఎంతో పేరుంది. పర్యాటక రంగంలో ప్రపంచంలో మంచి స్థానం సంపాదించుకుంది. అంతర్జాతీయ పెట్టుబడులన్నీ హైదరాబాద్‌లోనే పెడుతున్నారు. ఐటి రంగంలో బాగా విస్తరించింది. అనేక అంతర్జాతీయ కంపెనీలు ఇక్కడ ఉన్నాయి. దీంతో దేశవిదేశీయులు అనేకమంది ర ఓజూ హైదరాబాద్ సందర్శనకు వస్తుంటారు. ఇలాంటి ప్రతిభ ఉన్న భాగ్యనగరం కాస్తా మసకబారిపోతోంది. నగరంలోని హోటళ్లు, రెస్టారెంట్లు ఇలా కుళ్లిన, కాలం చెల్లిన ఆహార పదార్థాలను వండిపెడితే వారి ఆరోగయం ఏం కాను. మనం తినే ఆహారం పరిస్థితి దారుణంగా ఉ ందన్న నిజాలు దాడులతో తెలిసింది. ఇటీవలి కాలంలో వరుసగా ఆహార భద్రతా అధికారులు జరిపిన మెరుపు దాడుల్లో వెలుగుచూసిన దృశ్యాలు చూ స్తుంటే, మనం తింటున్నది ఆహారమా లేక విషమా అనే భయం కలుగుతోంది. ఒకవైపు పర్యాటక భాగ స్వామ్యాల గురించి చర్చలు జరుపుకుంటూనే, మరోవైపు మన నగరంలోని కనీస పరిశుభ్రతను కూడా కాపాడుకోలేక పోతున్నాం. ప్రజలు కూడా తమ పరిసరాలు కాపాడుకోవడం లేదు. నగరాన్ని చెత్తతో నింపి నరకకూపంగా మార్చేస్తున్నారు. ఇది రకమైన అభివృద్ధి అన్నది ప్రజలు ఆలోచించాలి. ట్రాఫిక్ జామ్‌లు, వరదలొస్తే నాలాలు పొండగం, రోడ్లు చెరువులను తలపించడం, ఎక్కడ పడితే అక్కడ చెత్తకుప్పలు తలపించడం దారుణం కాక మరోటి కాదు. ఇలాంటి దుర్భర పరిస్థితులు మంచిదా అన్నది ప్రజలు కూడా ఆలోచన చేయాలి. ఇది ఖచ్చితంగా మన నగరాన్ని మనమే చేజేతులా నాశనం చేసుకుంటున్నామని గుర్తించాలి. హైదరాబాద్ నగరం గ్లోబల్ వేదికగా మారుతున్న వేళ ప్రజలుగా మనమంతా ఎలా ఉండాలో తెలుసుకోవాలి. అందమైన ఆకాశ హర్మ్యాలు ఉంటే సరిపోదు. ఇక్కడికి వచ్చే పర్యాటకులు హైదరాబాద్ అందాలను చూసి మురిసి పోవాల్సిందే. అలాగే పరిశుభ్రత కూడా ఇక్కడ ముఖ్యం. అలాగే ఇక్కడ దొరికే తిండి మంచిదనే భరోసా ఉండాలి. సామాన్యుడు కడుపు నిండా భోజనం చేసి, ఆరోగ్యంగా బయటకు వస్తాడనే భరోసా కల్పించడం పాలకుల ప్రాథమిక బాధ్యత. కానీ, నేడు పరిస్థితి దానికి విరుద్ధంగా ఉంది. అధికారులు దాడులు చేసిన ప్రతిసారీ గడువు ముగిసిన నిల్వలు, కుళ్ళిన మాంసం, అపరిశుభ్రమైన వంటశాలలు, ఎలుకలు, బొద్దింకల స్వైరవిహారం దర్శనమిస్తున్నాయి. ఇదంతా ఒకేరోజులో పుట్టుకొచ్చిన సమస్యలు కావు. సంవత్సరాల తరబడి వ్యవస్థలో పెనవేసుకుపోయిన అవినీతికి, అధికారుల నిర్లక్ష్యానికి, యజమానుల కాసుల కక్కుర్తికి నిదర్శనం. అధికారులు తనిఖీలు చేసి, ఏదో నామమాత్రపు జరిమానాలు విధించి, హోటల్ యజమానిని వదిలేయడం వల్ల వస్తున్న ఉపద్రవంగా గుర్తించాలి. హోటళ్లలో అపరిశుభ్రత, కాలం చెల్లిన పదర్థాలను వాడితే కఠిన చర్యలు ఉండాలి. అవసరమైతే ఆ హోట్‌లను మూసేయాలి. జరిమానాలు విధించాఇ. హోటల్ నిర్వహణలో నిబంధనలు పాటించకపోతే, అది ప్రజారోగ్యంతో చెలగాటంగానే చూడాలి. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న నేరంగా పరిగణించి, అందుకు తగ్గట్లుగా కఠిన చర్యలు తీసుకోవాలి. ఆయా హోటళ్ల యజమానులను రక్షించే రాజకీయ దగుల్బాజీలను పట్టుకోవాలి. దాడులు జరిగినప్పుడు కొన్ని రోజులు హడావుడి చేయడం, ఆ తర్వాత మళ్లీ మామూలే అనిపించడం వల్లనే ఈ వ్యాపారస్తుల్లో ఏమాత్రం భయం ఉండటం లేదు. నిజానికి, మన నగరం ప్రపంచ స్థాయి పర్యాటక కేంద్రంగా ఎదగాలంటే, హోటల్ పరిశ్రమలో కఠినమైన 'ఫుడ్సేఫ్టీ ఆడిట్ విధానాన్నితీసుకు రావాలి. నిబంధనలు అతిక్రమించిన హోటల్ లైసెన్స్ ను శాశ్వతంగా రద్దు చేయాలి. ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా కఠిన చర్యలు తీసుకుంటారన్న భయం కల్పించాలి. అప్పుడే మన హోటల్ వ్యవస్థ బాగుపడుతుంది. లేకుంటే ఇలాగే కుళ్లిన ఆహార పదార్థాలతో ప్రజల ప్రాణాలతో చెలగటం తప్పదు.

# శ్యామాప్రసాద్ ముఖర్జీ జయంతి

### - ఘనంగా నివాళి అర్పించిన ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ,జూలై6:** భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకుడు డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ 125వ జయంతి సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ ఘనంగా నివాళు లర్పించారు. దేశ సమైక్యత కోసం ఆయన చేసిన త్యాగం, ప్రజాసేవ పట్ల చూపిన అంకితభావం తరతరాలకు ఆదర్శంగా నిలుస్తాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఆయన జీవితం 'ధైర్యానికి, మాతృభూమి పట్ల అచంచలమైన నిబద్ధతకు కాలాతీత ఉదాహరణ' అని కొనియాడారు. ప్రధాని మోదీ తన బ్లాగ్‌లో శ్యామా ప్రసాద్ ముఖర్జీ జీవిత విశేషాలను ప్రస్తావించారు. శ్యామా ప్రసాద్ సంపన్న కుటుంబంలో జన్మించినప్పటికీ, దేశసేవనే జీవిత లక్ష్యంగా ఎంచుకున్నారని చెప్పారు. వలస పాలన, విభజన రాజకీయాలు, సామాజిక సవాళ్ల వంటి అంశాలపై ఆయన రాజీపడకుండా పోరాడారని గుర్తు చేశారు. దేశ సమైక్యతే శ్యామా ప్రసాద్ ముఖర్జీ ప్రజాజీవితానికి మూల సూత్రమని ప్రధాని అన్నారు. దేశ విభజన సమయంలో పశ్చిమ బెంగాల్ భారతదేశంలోనే కొనసాగడంలో ఆయన కీలక పాత్ర పోషించారని, అనంతరం జమ్మూ కశ్మీర్ సంపూర్ణ విలీనానికి కృషి చేస్తూ నిర్బంధంలోనే ప్రాణాలు కోల్పోయారని పేర్కొన్నారు. మ్మూ కశ్మీర్‌కు ప్రత్యేక హోదా కల్పించిన రాజ్యాంగంలోని ఆర్టికల్ 370, 35ఏలను 2019లో తమ ప్రభుత్వం రద్దు చేసిందని, అది శ్యామా ప్రసాద్ ముఖర్జీ ఆశయాలకు నిజమైన నివాళి అని ప్రధాని



మోదీ అభివర్ణించారు (ఎనిటతిజీ బీనితిబా). అలాగే కలకత్తా విశ్వవిద్యాలయానికి అత్యంత పిన్న వయసులో వైస్ ఛాన్సలర్‌గా బాధ్యతలు చేపట్టిన శ్యామా ప్రసాద్.. పరిశోధన, గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేశారని కొనియాడారు. స్వతంత్ర భారత తొలి పరిశ్రమల మంత్రి అయిన శ్యామా ప్రసాద్ ముఖర్జీ, దామోదర్ వ్యాలీ కార్పొరేషన్, సింద్రి ఎరువుల కర్మాగారం వంటి కీలక ప్రాజెక్టులకు పునాది వేశారని ప్రధాని గుర్తు చేశారు.

# దుక్కుల్లో దు:ఖం

వాన పడుతుందనే నమ్మకంతో రైతులు తొలకరి చినుకులు కురిసిన వెంటనే దుక్కులు దున్నారు. అప్పు చేసి విత్తనాలు కొన్నారు. ట్రాక్టర్లకు డబ్బులూ చెల్లించారు. కొందరైతే ధైర్యం చేసి విత్తనాలు కూడా చల్లేశారు. కానీ, ఆ తర్వాత ఆకాశం ముఖం చాటేసింది. నేలలో పడిన విత్తనం మొలకెత్తలేదు. కొన్నిచోట్ల మొలిచినా ఎండిపోయాయి. ఇప్పుడు అదే పొలాన్ని మళ్లీ దున్నాలా? మళ్లీ విత్తనం కొనాలా? లేక ఇంకో వానకోసం ఎదురు చూడాలా? అనే సందిగ్ధంలో రాష్ట్ర రైతాంగం ఉంది. పొలంలో పంట కనిపించకముందే పెట్టుబడి మట్టిలో కలిసిపోయింది. దీంతో దుక్కుల్లో పచ్చదనం కాదు... ఇప్పుడు దుఃఖమే మొలుస్తోంది. ఈ ఏడాది నైరుతి రుతుపవనాలు కేరళను ఆలస్యంగా తాకడం, ఆ తర్వాత దేశవ్యాప్తంగా వాటి పురోగతి మందగిం చడం వల్ల ఖరీఫ్ సీజన్ తీవ్రంగా దెబ్బతింది. దేశవ్యాప్తంగా వర్షపాతం సాధారణం కంటే దాదాపు నలభై రెండు శాతం తక్కువగా నమోదైంది. జూలైలో కూడా సాధారణం కంటే తక్కువ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ అంచనా వేయడం రైతుల ఆందోళనను మరింత పెంచుతోంది.ప్రస్తుతం తెలంగాణలో పదిహేడు జిల్లాల్లో లోటు వర్షాపాతం నమోదైంది. సాధారణంగా జూన్ చివరి నాటికి ఊపందుకోవాల్సిన ఖరీఫ్ సాగు ఈసారి ఆశించిన స్థాయికి చేరలేదు. గతేడాదితో పోలిస్తే సాగు దాదాపు సగానికి పడిపోయింది. ఇప్పటికే వేలాది మంది రైతులు తొలకరి జల్లులను నమ్ముకుని పత్తి, మొక్కజొన్న, సోయాబీన్, కందులు, పెసర వంటి పంటలు వేశారు. కానీ, తర్వాత వర్షాలు లేకపోవడంతో విత్తనాలు మొలకెత్తలేదు. దీనికి తోడు ప్రధాన జలాశయాల్లో నీటి నిల్వలు పడిపోతున్నాయి. ఎగువ ప్రాంతాల నుంచి ప్రాజెక్టులకు నీటి ప్రవాహం మందగించడంతో సాగు, తాగునీటి అవసరాలపై ఒత్తిడి పెరుగుతోంది. ఖరీఫ్ సాగు కీలకదశలో ప్రాజెక్టులు నిండకపోవడం రైతుల్లో ఆందోళన కలిగిస్తోంది. వర్షాభావం మరికొన్ని రోజులు ఇలాగే కొనసాగితే చెరువులు, భూగర్భజలాలపై మరింత



ఒత్తిడి పెరిగి వ్యవసాయ రంగం తీవ్ర సంక్ష?ోభాన్ని ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడే ప్రమాదం ఉంది.గత కొన్నేళ్లుగా ప్రకృతి వైపరీత్యాలు అన్నదాతను వరుసగా వెంటాడుతూనే ఉన్నాయి. ఒకసారి అతివృష్టి, మరోసారి అనావృష్టి, ఇంకోసారి అకాల వర్షాలు, వడగళ్ల వానలు, తుఫాన్లు... ఇలా యేటా ఏదో ఒక విపత్తు రైతు జీవితాన్ని కుదేలు చేస్తోంది. వ్యవసాయం ఇక లాభసాటి వృత్తి కాదనే భావన బలపడుతోంది. అందుకే చాలామంది యువ రైతులు కాడిని వదిలి పట్టణాలకు వలస వెళ్తున్న దుస్థితి నెలకొంది. ఇది వ్యవసాయ రంగానికి ప్రమాదకర సంకేతం. వర్షాల ఆలస్యానికి 'ఎల్ నినో' కారణంగా వాతావరణ నిపుణులు చెబు తున్నారు. అసలు ఎల్ నినో అంటే ఏమిటనేది, దాని ప్రభావం గురించి గ్రామీణ ప్రాంత రైతులకు తెలియదు. ఇది మధ్య, తూర్పు పసిఫిక్ మహాసముద్రంలో సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలు అసాధారణంగా పెరగడం వల్ల ఏర్పడే వాతావరణ దృగ్విషయం. దీని ప్రభావంతో భారత నైరుతి రుతుపవనాల తీవ్రత తరచుగా తగ్గిపోతుంది. వర్షపాతం సమయానికి కురవకపోవడం లేదా భారీ విరామాలు రావడం వల్ల ఖరీఫ్ సాగు తీవ్రంగా దెబ్బ తింటుంది. నీటి వనరులపై ఒత్తిడి పెరిగి బోర్లు, చెరువులు త్వరగా ఎండిపోతాయి. దిగుబడులు తగ్గడంతో రైతుల ఆదాయం క్షీణించి అప్పుల భారం పెరుగుతుంది. పశుగ్రాసం కొరత కూడా ఏర్పడి పశు సంపదపై ప్రతి కూల ప్రభావం పడుతుంది.మొత్తమ్మీద ఎల్‌నినో ప్రభావం వ్యవసాయాన్ని మాత్రమే కాక గ్రామీణ ఆర్థిక వ్యవస్థను కూడా తీవ్ర సంక్షోభంలోకి నెట్టే ప్రమాదాన్ని పెంచుతుంది. ఇప్పుడు తెలంగాణ రైతాంగం ఎదుర్కొంటుంది ఇదేాస్తవానికి ప్రభుత్వం ఇలాంటి అంశాలపై రైతులకు అవగాహన కల్పించాలి. వర్షాలు ఆలస్యమైతే ప్రత్యామ్నాయ పంటల్ని ప్రోత్సహించేలా సూచనలు ఇవ్వాలి. రెండోసారి విత్తుకోవాల్సిన రైతులకు ఉచితంగా లేదా సబ్సిడీపై విత్తనాలందించాలి. వ్యవసాయ రుణాలను రీషెడ్యూల్ చేయాలి. పంట బీమా నష్టపరిహారం త్వరగా చెల్లించాలి. ఉపాధి హామీ పనులను విస్తరించి గ్రామీణ కుటుంబాలకు ఆదాయం కల్పించాలి. చెరు వులు, కుంటలు, సూక్ష్మ నీటిపారుదల వ్యవస్థలపై పెట్టుబడులు పెంచాలి. కానీ ఎక్కడా ఆ పరిస్థితి లేదు. 'వర్షాలు రాకుంటే దానికి మేం ఏం చేస్తాం' అన్న ధోరణి అధికార యంత్రాంగంలో కనిపిస్తోంది.

# గుల్‌మొహర్

**● 'బాజీచా -- ఎ- అత్ఫాల్ హై ● దునియా మేరే ఆగే ● హోతా హై షబ్ -- ఓ -- రోజ్ ● తమాషా మేరే ఆగే!" అంటాడు మీర్జా గాలిబ్. అంటే**

"నాముందు ఈ ప్రపంచం ఒక పిల్లల ఆట స్థలం, రాత్రింబవళ్లు నా ఎదుట ఒక కొత్త నాటకం ప్రదర్శింపబడుతోంది" అని దాని భావం. గాలిబ్ మొగల్ సామ్రాజ్యపు చివరి దశకు చెందిన ప్రసిద్ధ ఉర్దూ, పర్షియన్ కవి. అనేక జీవిత సత్యాలను, జీవన తాత్వికతలను తన శాయరీ, గజల్స్ ద్వారా సాహిత్య రంగానికి అందించాడు. ఆయన చెప్పినట్లుగానే రోజుకో కొత్త నాటకాన్ని తెరమీదకు తీసుకొస్తున్నారు నేటి మతతత్వవాదులు.ఇక్కడ మన హైదరాబాద్‌లోనే ప్రసిద్ధుడయిన మఖ్దూం మొహియుద్దీన్ ఉర్దూ మహాకవి. ఇక్కడి సామాన్య ప్రజల విముక్తి కోసం కవిత్వం రాసి, పాటలు కట్టి, నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పోరాడాడు. "ఏ జంగ్ హై జంగే ఆజాదీ, ఆజాదీ కే పర్చమ్ కే తలే, హం హింద్ కే రహ్నే వాలోం కి– మజ్దూరోంకి సారా సంసార్ హమారా హై, పూరబ్ పశ్చిమ్, ఉత్తర్, దక్కన్, హం అమెరికీ, హం ఆఫ్రికీ, హం చీనీ జాం బాజానే వతన్" ఈ ప్రపంచమంతా మాదే అంటూ అంతర్జాతీయ గీతాన్ని రాశాడు ఉర్దూలోనే. వీళ్ల శాయరీలను, గజల్స్‌ను, మన దాశరథి, గజ్జెల మల్లారెడ్డి మొదలైన వాళ్లు తెలుగు చేసి మనకందించారు. అవి ఇప్పటికీ మనల్ని కదిలిస్తూనే ఉన్నాయి.షోయబుల్లాఖాన్ ఈ తెలుగు నేలపైనే అక్షర స్వేచ్ఛను కాపాడటం కోసం రాజీలేని పోరాటం చేసి ప్రాణాల ర్పించాడు. ఆదిలాబాద్ జిల్లాకు చెందిన పండితుడు సామల సదాశివ ఉర్దూ సాహిత్య, సంగీత స్వారస్యాన్ని అవపోసన పట్టి తెలుగు సమాజానికి కానుక చేశాడు. భాషా మాధుర్యాలను హృదయం నిండా ఆస్వాదించారు. ఇవన్నీ భాషకు మతాన్ని అంటగట్టడం ఎంతటి అవివేకమో తెలపడానికి ఉదాహరణలుగా ఇస్తున్నాను.ఉర్దూ మన దేశంలో ఉద్భవించిన భాష. భారతదేశ చరిత్ర, సాహిత్యం సంస్కృతిలో భాగమైనది ఉర్దూ భాష. దాన్ని ఏదో ఒక రాష్ట్రానికి, ప్రాంతానికి, మతానికి పరిమితం చేయటం మూర్ఖత్వంతో కూడుకొన్నది. ఇటీవల నిజామాబాద్ జిల్లా ఆర్మూర్‌లోని ఒక పాఠశాలలో జరిగిన..సంఘటన, భాషకు, మతాన్ని ఆపాదించి, పెద్ద రగడనే సృష్టించారు. వాళ్లు అంతే చేస్తారు. ఏదో పేరు చెప్పి మత ఉద్వేగాలను రెచ్చగొట్టి ప్రజలను విభజించడం, వైరుధ్యం సృష్టించడం, విద్వేషాగ్నులను పెంచి అధికారంలో కొనసాగడం వారి వ్యూహంలో ఒక భాగం. వారికి చరిత్ర, సంస్కృతికి సంబంధించిన వాస్తవిక జ్ఞానం బొత్తిగా ఉండదు. వక్రీకరణల వక్ర బుద్ధి తప్ప.ఒక ప్రైవేటు పాఠశాలలో ఒక టీచరు ఉర్దూ బోధిస్తున్నాడని తెలుసుకుని సంఘీయులు, బీజేపీ గుంపు పాఠశాలలోకి వెళ్లి ప్రిన్సిపాల్‌పై భౌతిక దాడికి పూనుకున్నారు. అదీ పోలీసుల సమక్షంలోనే దాడి చేశారు. విద్యార్థుల ఎంపికలో ఆ భాష లేనట్లయితే, కంప్లయింట్ చేయవచ్చు. ప్రశ్నించవచ్చు. కానీ వీళ్ల ఉద్దేశ్యము ఏమిటంటే ఉర్దూ అనేది ముస్లింల భాష అనీ, దాన్ని బోధించడం నేరమయినట్లు ఒక విద్వేష తగాదాను సృష్టించే ప్రయత్నం చేశారు. ఇప్పుడు భాషాపరమైన చర్చనూ చేస్తున్నారు. ఉర్దూ నేర్చుకుంటే, బిర్యానీ తింటే మతం మారిపోతారని భావించడం మూర్ఖత్వంతో కూడిన భావన. ఇంగ్లీష్ మాట్లాడితే క్రిస్టియన్లమై పోయేదుంటే, ఇప్పటికి ఎందరు క్రిస్టియన్లుగా మారేవారో కదా! భాషా సంస్కృతులలో ఆదాన ప్రధానాలు ఉంటాయి. కొన్ని సంప్రదా యాలూ ఉంటాయి తప్ప, మతం ఆధారితంగా భాష ఉండదు. అయినా మన రాష్ట్రంలో తెలుగు, ఉర్దూ భాషలు, ప్రభుత్వం గుర్తించిన అధికార భాషలు. ఎవరేది నేర్చుకుంటారు అనేది వారి భాష ఎంపిక మీద ఆధారపడి ఉంటుంది. ఉర్దూ బోధిస్తే నేరం అన్నట్లు మాట్లాడటం, దాన్ని కేవలం మదరసాల లోనే బోధించే భాషగా చూడటం అన్యాయం.

TO-DAY TELANGANA Telugu News Paper
టుడే తెలంగాణ
తెలుగు దినపత్రిక నిజం మా నైజం

# వైభవ్ వన్డే ప్రపంచకప్ కూడా ఆడాలి


**• మాజీ క్రికెటర్ లక్ష్మణ్ శివరామకృష్ణన్**



టీమిండియా టీనేజ్ సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీకి వన్డే ప్రపంచకప్ 2027లో కూడా ఆడే అవకాశం ఇవ్వాలని మాజీ క్రికెటర్ లక్ష్మణ్ శివరామకృష్ణన్ అన్నారు. విశ్రాంతి ఇవ్వకుండా వరుసగా మ్యాచ్‌లు ఆడించాలని టీమిండియా మేనేజ్‌మెంట్‌కు సూచించారు. ఇంగ్లండ్ పర్యటనలో భాగంగా శనివారం మాంచెస్టర్ వేదికగా జరిగిన రెండో టీ20తో వైభవ్ సూర్యవంశీ అంతర్జాతీయ క్రికెట్‌లోకి అరంగేట్రం చేసిన సంగతి తెలిసిందే. తద్వారా అంతర్జాతీయ క్రికెట్‌లోకి అరంగేట్రం చేసిన అతిపిన్న భారత ఆటగాడిగా వైభవ్ చరిత్ర సృష్టించాడు. ఈ క్రమంలో క్రికెట్ గాడ్ సచిన్ టెండూల్కర్ పేరిట ఉన్న 37 ఏళ్ల రికార్డ్‌ను 15 ఏళ్ల వైభవ్ బద్దలు కొట్టాడు. అయితే తన అరంగేట్రాన్ని వైభవ్ ఘనంగా మార్చుకోలేకపోయాడు. 10 బంతుల్లో 2 సిక్స్‌లతో 14 పరుగులే చేసి స్టంపౌట్‌గా వెనుదిరిగాడు. తాజాగా వైభవ్ సూర్యవంశీ గురించి మాట్లాడిన శివరామకృష్ణన్.. వన్డే ప్రపంచకప్‌లో ఆడించాలనే కొత్త డిమాండ్‌ను తెరపైకి తీసుకొచ్చాడు. వైట్‌బాల్ క్రికెట్‌లో టీమిండియా మ్యాచ్ విన్నర్‌గా ఎదుగుతాడని జోస్యం చెప్పాడు. విఫలమైనా అతనికి వరుసగా అవకాశాలు ఇవ్వాలని, విశ్రాంతి పేరిట పక్కన పెట్టవద్దని సూచించాడు. 'వైభవ్ సూర్యవంశీని ఆడించాలని నిర్ణయించుకున్న తర్వాత.. అతనికి తగినన్న అవకాశాలు ఇస్తూనే ఉండాలి. రాబోయే 20 ఏళ్ల పాటు భారత క్రికెట్‌కు అతను ఒక పెద్ద పెట్టుబడిగా మారుతాడు. హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్, కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ అతనికి పూర్తి మద్దతు ఇవ్వాలి. కొన్ని మ్యాచ్‌ల్లో అతను సరిగ్గా ఆడకపోయినా.. అతన్ని జట్టు నుంచి తొలగించకూడదు. అంతేకాకుండా వైభవ్‌కు విశ్రాంతి ఇవ్వాల్సిన అవసరం లేదు. బౌలర్లకు అవసరమైనంత ఫిట్‌నెస్ బ్యాటర్లకు అవసరం లేదు. అతన్ని ఏడాది పొడవునా ఆడిస్తూనే ఉండాలి. ఎక్కువ మ్యాచ్‌లు ఆడటం, బ్యాటింగ్ చేయడం వల్ల అతని మానసిక బలంతో పాటు ఏకాగ్రత పెరుగుతుంది. వైభవ్ సూర్యవంశీ టీ20 ఫార్మాట్‌లో బాగా రాణిస్తే.. అతనికి 50 ఓవర్ల ప్రపంచకప్‌లో కూడా తప్పకుండా అవకాశం ఇవ్వాలి. అతను వైట్‌బాల్ క్రికెట్‌లో భారత ప్రధాన మ్యాచ్ విన్నర్‌గా ఎదుగుతాడు.'అని శివరామకృష్ణన్ జోస్యం చెప్పాడు.

# అంతర్జాతీయ ఫుట్‌బాల్‌కు నేమార్ రిటైర్మెంట్

న్యూజెర్సీ వేదికగా జరిగిన ఫిఫా వరల్డ్ కప్ రౌండ్ ఆఫ్ 16 పోరులో నార్వే చేతిలో బ్రెజిల్ 2-1 తేడాతో ఘోర పరాజయాన్ని చవిచూసింది. ఈ దారుణ ఓటమి తర్వాత బ్రెజిల్ స్టార్ ఫుట్‌బాల్ ఆటగాడు నేమార్ అంతర్జాతీయ ఫుట్‌బాల్‌కు రిటైర్మెంట్ ప్రకటిస్తూ సంచలన నిర్ణయం తీసుకున్నాడు. మ్యాచ్ ముగిసిన వెంటనే 34 ఏళ్ల నేమార్ భావోద్వేగానికి గురవుతూ.. తన 16 ఏళ్ల సుదీర్ఘ అంతర్జాతీయ కెరీర్‌కు ముగింపు పలుకుతున్నట్లు వెల్లడించాడు. 'సెలెకావో' (బ్రెజిల్ జట్టు)తో తన ప్రయాణం ముగిసిందని స్పష్టం చేశాడు. ఈ ఉత్కంఠభరిత మ్యాచ్‌లో నార్వే ఆటగాడు ఎర్లింగ్ హాలాండ్ చివరి నిమిషాల్లో వరుసగా రెండు గోల్స్ చేసి బ్రెజిల్‌కు గట్టి షాక్ ఇచ్చాడు. స్టాపేజ్ టైమ్‌లో నేమార్ పెనాల్టీని గోల్‌గా మలిచినప్పటికీ బ్రెజిల్‌కు ఓటమి తప్పలేదు. మ్యాచ్ అనంతరం నేమార్ మాట్లాడుతూ.. "నేను ఎంతో ప్రయత్నించాను, కానీ ఇక అంతా ముగిసింది. నేను ఇక్కడే ప్రారంభించాను, ఇక్కడే ముగించాను" అంటూ ఆవేదన వ్యక్తం చేశాడు. గాయంతోనే వరల్డ్ కప్‌కు వచ్చిన నేమార్.. ఆరంభ మ్యాచ్‌లకు దూరమయ్యాడు. ఆ తర్వాత కోచ్ కార్లో అన్సెలొట్టి వ్యూహాల్లో భాగంగా స్కాలాండ్, నార్వే మ్యాచ్‌లలో సబ్‌స్టిట్యూట్‌గా మైదానంలోకి వచ్చాడు. బ్రెజిల్ జెర్సీలో పెనాల్టీ రూపంలో అతడు చేసిన చివరి గోల్ కేవలం ఓదార్పుగానే మిగిలిపోయింది. ఐదుసార్లు ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచిన బ్రెజిల్ టోర్నీ నుంచి నిష్క్రమించింది. 2010లో సీనియర్ జట్టు తరఫున అరంగేట్రం చేసిన నేమార్.. బ్రెజిల్ చరిత్రలోనే అత్యధిక గోల్స్ చేసిన ఆటగాడిగా నిలిచాడు. మొత్తం 129 అంతర్జాతీయ మ్యాచ్‌లలో 80 గోల్స్ సాధించాడు. నాలుగు ఫిఫా వరల్డ్ కప్‌లలో బ్రెజిల్ ఫుట్‌బాల్‌కు ఫేస్ ఐకాన్‌గా నిలిచినప్పటికీ, ప్రపంచకప్ ట్రోఫీని మాత్రం అందుకోలేకపోయాడు. అయితే, 2013లో ఫిఫా కాన్ఫెడరేషన్స్ కప్, 2016 రియో ఒలింపిక్స్‌లో కెప్టెన్‌గా బ్రెజిల్‌కు బంగారు పతకం, 2012 లండన్ ఒలింపిక్స్‌లో రజతం అందించాడు. కెరీర్ అంతటా గాయాలు వేధించినా, అంచనాల భారం వెంటాడినా బ్రెజిల్ అత్యుత్తమ ఫుట్‌బాలర్లలో ఒకడిగా నేమార్ నిలిచిపోతాడు. మ్యాచ్ ముగిశాక మైదానంలో నేమార్ కన్నీళ్లు పెట్టుకోగా.. సహచర ఆటగాళ్లు అతడిని ఓదార్చారు. ఈ ఓటమితో కోచ్ కార్లో అన్సెలొట్టి ఆధ్వర్యంలోని బ్రెజిల్ వరల్డ్ కప్ ప్రస్థానం కూడా ముగిసింది.



# శ్రేయస్ అయ్యర్ పేరిట చెత్త రికార్డు

ఇండియా నయా టీ20 కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ కెప్టెన్సీ కెరీర్ అత్యంత వరస్ట్ నోట్ తో స్టార్ట్ అయింది. అతని లీడర్‌షిప్ లో ఆడిన ఫస్ట్ మ్యాచ్ లో ఇండియా 34 రన్స్ తేడాతో ఐర్లాండ్ చేతిలో ఓడిపోయింది. అది ఏదో ఒక మ్యాచ్ లో జరిగిన పొరపాటు అనుకుంటే, రెండో మ్యాచ్ లోనూ ఐర్లాండ్ ఒక్క రన్ తేడాతో ఇండియాను ఓడించి అయ్యర్ సేనను 2-0 తో క్లీన్ స్వీప్ చేసి హిస్టారికల్ షాక్ ఇచ్చింది. ఆ తర్వాత ఇంగ్లాండ్‌తో జరగాల్సిన ఫస్ట్ టీ20 మ్యాచ్ వర్షం వల్ల కంప్లీట్‌గా వాషౌట్ అయింది. శనివారం జరిగిన సెండ్ టీ20 మ్యాచ్ లోనైనా ఫస్ట్ విక్టరీ కొట్టాలని అయ్యర్ చూసినప్పటికీ ఇంగ్లాండ్ 4 వికెట్ల తేడాతో ఇండియాను దారుణంగా దెబ్బకొట్టింది. ఈ ఓటమితో అయ్యర్ పేరిట ఒక అన్‌వాంటెడ్ వరస్ట్ రికార్డ్ నమోదైంది. ఇండియా తరపున మూడు కంప్లీట్ మ్యాచులకు కెప్టెన్సీ చేసి ఒక్కటంటే ఒక్క మ్యాచ్ లోనూ విక్టరీ సాధించలేకపోయిన ఫస్ట్ ఇండియన్ కెప్టెన్ గా అయ్యర్ హిస్టరీ క్రియేట్ చేశాడు. ఈ మ్యాచ్ 15 ఏళ్ల వండర్ కిడ్ వైభవ్ సూర్యవంశీ మచ్-హైప్డ్ ఇంటర్నేషనల్ డెబ్యూతో ఎంతో గ్రాండ్ గా స్టార్ట్ అయింది. కానీ లెగ్ స్పిన్నర్ రవి బిష్ణోయ్ తన వరస్ట్ బౌలింగ్ తో పండగ వాతావరణాన్ని కంప్లీట్‌గా పాడుచేశాడు. మ్యాచ్ లో బిష్ణోయ్ వేసిన 17వ ఓవర్ లో ఏకంగా 29 రన్స్ సమర్పించుకుని మ్యాచ్ ను ఇంగ్లాండ్ చేతుల్లో పెట్టాడు. ఆ ఓవర్ ఫస్ట్ రెండు బంతులనూ బిష్ణోయ్ నో బాల్స్ వేసి భారీ బ్లండర్ చేశాడు. టీ20 వరల్డ్ కప్ సెమీఫైనల్ ఓటమికి పగ తీర్చుకోవాలని చూస్తున్న ఇంగ్లాండ్ 22 ఏళ్ల యంగ్



ఆల్‌రౌండర్ జాకబ్ బెథెల్ (46 బంతుల్లో 76 నాటౌట్) ఈ లక్కీ ఛాన్స్ ను పక్కాగా యూజ్ చేసుకుని మూడు భారీ సిక్సర్లు బాదాడు. దీంతో 191 రన్స్ ఛేజింగ్‌ను ఇంగ్లాండ్ మరో ఓవర్ మిగిలి ఉండగానే చాలా ఈజీగా ఫినిష్ చేసి సిరీస్ లో 1-0 లీడ్ సాధించింది. నిజానికి ఇంగ్లాండ్ ఛేజింగ్ చాలా దారుణంగా స్టార్ట్ అయింది. ఇండియా స్పీడ్‌స్టర్ అర్ష్‌దీప్ సింగ్ ఫస్ట్ ఓవర్ లోనే ఓపెనర్లు ఫిల్ సాల్ట్, జోస్ బట్లర్ లను అవుట్ చేసి ఇండియాకు అదిరిపోయే బ్రేక్ త్రూ ఇచ్చాడు. కానీ ఆ ఆనందం ఎక్కువ సేపు నిలవలేదు. క్రీజులోకి వచ్చిన ఇంగ్లాండ్ కెప్టెన్ హ్యారీ బ్రూక్ కేవలం 15 బంతుల్లోనే 3 సిక్సర్లు, 2 ఫోర్లతో 39 రన్స్ చేసి అర్ష్‌దీప్ సింగ్ ఓవర్ లోనే 27 రన్స్ పిండుకుని కౌంటర్ అటాక్ స్టార్ట్ చేశాడు. అక్షర్ పటేల్ బౌలింగ్ లో బ్రూక్ లెగ్ సైడ్ లో ఇషాన్ కిషన్ కు క్యాచ్ ఇచ్చి అవుట్ అయినప్పటికీ, అప్పటికే అతను ఇంగ్లాండ్ విక్టరీకి కావలసిన సాలిడ్ ఫౌండేషన్ (పునాది) సెట్ చేశాడు. ఆ తర్వాత బెథెల్ తో జాయిన్ అయిన టామ్ బాంటన్ (32 బంతుల్లో 39 రన్స్) ఫోర్త్ వికెట్ కు ఏకంగా 67 రన్స్ క్రూషియల్ పార్ట్‌నర్‌షిప్ బిల్డ్ చేశారు. ఈ ఇద్దరూ ఇండియన్ స్పిన్నర్లను చాలా ఈజీగా హ్యాండిల్ చేశారు. ఇంగ్లాండ్ స్పిన్నర్లతో పోలిస్తే ఇండియా మెయిన్ స్పిన్నర్లు రవి బిష్ణోయ్ (4 ఓవర్లలో 0/60), వరుణ్ చక్రవర్తి (4 ఓవర్లలో 1/37) లు పిచ్ నుంచి ఎలాంటి సపోర్ట్ రాబట్టలేకపోయారు. ఇంగ్లీష్ స్పిన్నర్లు బాల్ ను గాల్లో స్లోగా వేసి వికెట్లు తీస్తే, మనవాళ్లు మాత్రం ధారాళంగా రన్స్ సమర్పించుకున్నారు. ఇండియా బౌలింగ్ లో కేవలం అక్షర్ పటేల్ (4 ఓవర్లలో 1/19) ఒక్కడే ఎకనామికల్ గా బౌలింగ్ చేసి వన్ మ్యాన్ షో చూపించినా లాభం లేకపోయింది. ఇక మంగళవారం జరిగే మూడో టీ20లోనైనా గెలిచి, సిరీస్ సమం చేయాలని ఫ్యాన్స్ కోరుకుంటున్నారు. లేకపోతే సిరీస్ గెలిచే అవకాశం కోల్పోతారని ఆవేదన వ్యక్తం చేశారు.

# ఇదే నా చివరి ప్రపంచకప్..

**• క్రిస్టియానో రొనాల్డో కీలక ప్రకటన**



పోర్చుగల్ ఫుట్‌బాల్ సూపర్‌స్టార్ క్రిస్టియానో రొనాల్డో తన అంతర్జాతీయ కెరీర్‌పై ఒక కీలక ప్రకటన చేశాడు. ప్రస్తుతం జరుగుతున్న 2026 ఫిఫా ప్రపంచకప్ టోర్నమెంటే తన కెరీర్‌లో చివరిదని ఆయన స్పష్టం చేశాడు. స్పెయిన్‌తో జరగనున్న రౌండ్ ఆఫ్ 16 మ్యాచ్‌కు ముందు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. తన భవిష్యత్తు ప్రణాళికలపై వస్తున్న ఊహాగానాలకు తెరదించాడు. ఈ సందర్భంగా రొనాల్డో మాట్లాడుతూ.. "ఈ ప్రపంచకప్‌ను వీలైనంత ఎక్కువగా ఆస్వాదించాలనుకుంటున్నాను. ఎందుకంటే ఇదే నా చివరి ప్రపంచకప్. అయితే, రేపటి మ్యాచే ఈ టోర్నీలో నా చివరి గేమ్ కాకూడదని ఆశిస్తున్నాను" అన్నాడు. 41 ఏళ్ల రొనాల్డోకు ఇది ఆరో ప్రపంచకప్ కావడం విశేషం. ఈ టోర్నీలో ఇప్పటివరకు నాలుగు మ్యాచ్‌లు ఆడి మూడు గోల్స్ సాధించాడు. వీటిలో ఒకటి నాకౌట్ దశలో చేసినదే. తన సుదీర్ఘ కెరీర్‌లో ప్రపంచకప్‌లలో మొత్తం 11 గోల్స్ నమోదు చేశాడు. రిటైర్మెంట్‌పై పదేపదే ప్రశ్నలు అడగవద్దని మీడియాను కోరాడు. "నేను ఎప్పుడు రిటైర్ అవ్వాలనుకుంటే అప్పుడే అవుతాను. మీరు కోరుకున్నప్పుడు కాదు. ఈ ప్రశ్న అడగడం సమయం వృథా. నా దృష్టి మొత్తం రేపటి మ్యాచ్‌పైనే ఉంది" అని స్పష్టం చేశాడు. జట్టు పట్ల తన నిబద్ధతను పునరుద్ఘాటిస్తూ, "జట్టుకు సహాయం చేయడానికి నేను ఎప్పుడూ నా శరీరం, ఆత్మతో కట్టుబడి ఉంటాను. నేను ఆడుతున్నానా? లేదా? అన్నది ముఖ్యం కాదు. నా పాత్ర ఎప్పుడూ కీలకమే" అని వివరించాడు. ఇది తన చివరి ప్రపంచకప్ అయినప్పటికీ, టోర్నీ గెలవాలనే లక్ష్యంతోనే పోర్చుగల్ జట్టు ఇక్కడికి వచ్చిందని రొనాల్డో ధీమా వ్యక్తం చేశాడు. "ప్రపంచకప్ గెలవగలమనే నమ్మకం లేకపోతే మేము ఇక్కడ ఉండేవాళ్లం కాదు. ఇది ఒక అందమైన అనుభవం. ప్రతీ గేమ్‌లోనూ మా ఆటను మెరుగుపరుచుకుంటున్నాం. ఇప్పటికే కొన్ని పెద్ద జట్లు టోర్నీ నుంచి నిష్క్రమించాయి. మా జట్టు చాలా ప్రశాంతంగా ఉంది, మేము బాగా శిక్షణ పొంది, మ్యాచ్‌కు సిద్ధమయ్యాం" అని అన్నాడు. మొత్తంగా ఈ ప్రపంచకప్‌తో తన ప్రస్థానానికి ముగింపు పలకనున్నప్పటికీ, జట్టును విజేతగా నిలపాలనే గట్టి పట్టుదలతో రొనాల్డో ఉన్నట్లు స్పష్టమవుతోంది.

# రీఎంట్రీ ఇవ్వనున్న సంజూ శాంసన్!



టీ20 ప్రపంచకప్ గెలిచిన జోష్‌లో ఉన్న భారత్‌కు యూకే పర్యటన తీవ్ర నిరాశను మిగిల్చింది. వరుస ఓటములతో సతమతమవుతున్న వేళ, జట్టులోకి ప్రపంచకప్ హీరో సంజూ శాంసన్‌ను తిరిగి తీసుకోవాలనే డిమాండ్ ఊపందుకుంది. భారత జట్టు 2026 టీ20 ప్రపంచకప్ గెలిచిన తర్వాత ఆడిన నాలుగు మ్యాచ్‌లలో ఒక్కటంటే ఒక్కటి కూడా గెలవకపోవడం అభిమానులను తీవ్రంగా నిరాశపరిచింది. ఐర్లాండ్, ఇంగ్లాండ్ చేతుల్లో టీమిండియా వరుసగా పరాజయాలు చవిచూసింది. ఈ క్రమంలోనే ఇంగ్లాండ్‌తో జరిగిన రెండో టీ20లో యువ సంచలనం వైభవ్ సూర్యవంశీకి చోటు కల్పించడం కోసం, ఏకంగా ప్రపంచకప్‌లో 'ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్'గా నిలిచిన సంజూ శాంసన్‌పై వేటు వేశారు. కేవలం మూడు ఇన్నింగ్స్‌లలో విఫలమయ్యాడనే కారణంతో భారత్‌కు మూడో ప్రపంచకప్ అందించిన స్టార్ ఆటగాడిని పక్కన పెట్టడంపై ఇప్పుడు సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రస్తుత భారత తుది జట్టును పరిశీలిస్తే అగ్ర వరుసలోని ఏడుగురు బ్యాటర్లలో అభిషేక్ శర్మ, వైభవ్ సూర్యవంశీ, ఇషాన్ కిషన్, తిలక్ వర్మ, అక్షర్ పటేల్, శివమ్ దూబే ఇలా ఏకంగా ఆరుగురు ఎడమచేతి వాటం ఆటగాళ్లే ఉన్నారు. ఒకే శైలి కలిగిన ఆటగాళ్లు వరుసగా ఉండటం వల్ల ప్రత్యర్థి బౌలర్లకు లైన్ అండ్ లెంగ్త్ మార్చాల్సిన అవసరం లేకుండా పోతోంది. ఇది బౌలర్ల పనిని మరింత సులువు చేస్తోంది. ఈ తరుణంలో కుడిచేతి వాటం కలిగిన సంజూ శాంసన్‌ను జట్టులోకి తీసుకుంటే ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం దొరుకుతుంది. మిడిల్ ఆర్డర్‌లో సమతుల్యత వస్తుంది. రెండో టీ20కి ముందు తిలక్ వర్మపై వేటు పడుతుందని భావించినప్పటికీ, అతను 11 బంతుల్లో 24 పరుగులు చేసి జట్టుకు మంచి ముగింపునిచ్చాడు. దీంతో ఇప్పుడు అందరి కళ్లు ఇషాన్ కిషన్‌పైనే పడ్డాయి. ఈ పర్యటనలో ఇషాన్ ప్రదర్శన దారుణంగా ఉంది. ఐర్లాండ్‌తో జరిగిన రెండు మ్యాచ్‌లలో కేవలం 13 పరుగులు చేసిన ఇషాన్, ఇంగ్లాండ్‌పై ఆడిన రెండు మ్యాచ్‌లలో 49 పరుగులు మాత్రమే చేశాడు. ముఖ్యంగా రెండో టీ20లో అతను 40 బంతుల్లో 49 పరుగులు చేసినప్పటికీ, అతని నెమ్మదైన బ్యాటింగ్ (122 స్ట్రైక్ రేట్) వల్ల మిడిల్ ఓవర్లలో భారత్ వెనుకబడి మ్యాచ్‌ను చేజార్చుకోవాల్సి వచ్చింది. పిచ్‌పై బంతి కాస్త స్వింగ్ అయినా, బౌన్స్ అయినా ఇషాన్ కిషన్ తీవ్రంగా ఇబ్బంది పడుతున్నట్లు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. అతను అంతర్జాతీయ టీ20లలో సాధించిన 1390 పరుగులలో ఏకంగా 1100 పరుగులు భారతదేశంలోని ఫ్లాట్ పిచ్‌లపైనే వచ్చాయి. ఇంగ్లాండ్, న్యూజిలాండ్, ఐర్లాండ్ వంటి దేశాలలో అతని స్ట్రైక్ రేట్ మరియు సగటు చాలా పేలవంగా ఉంది. ప్రస్తుత యూకే పర్యటనలో మూడో స్థానంలో ఆడుతున్న ఇషాన్ నాలుగు మ్యాచ్‌లలో కలిపి కేవలం 62 పరుగులు మాత్రమే చేసి ఘోరంగా విఫలమయ్యాడు.



# తిలక్ వర్మ సరికొత్త ప్రపంచ రికార్డు

భారత క్రికెట్‌లో సరికొత్త శకం మొదలైంది. సీనియర్ల గైర్హాజరీలో యువ ఆటగాళ్లు మైదానంలో పరుగుల వరద పారిస్తూ సరికొత్త రికార్డులను తమ పేరిట లిఖించుకుంటున్నారు. ప్రస్తుతం ఇంగ్లాండ్‌తో జరుగుతున్న టీ20 ఇంటర్నేషనల్ సిరీస్‌లో టీమిండియా యువ సంచలనం, వైస్ కెప్టెన్ తిలక్ వర్మ అద్భుత ప్రదర్శనతో అంతర్జాతీయ క్రికెట్ ప్రపంచాన్ని నివ్వెరపరిచాడు. ఇంగ్లాండ్‌తో జరిగిన రెండో టీ20 మ్యాచ్‌లో ఈ తెలుగు కుర్రాడు చెలరేగి ఆడి సరికొత్త మైలురాయిని అందుకున్నాడు. టీ20 ఇంటర్నేషనల్స్ చరిత్రలో అత్యంత తక్కువ వయస్సులోనే 1500 పరుగుల మార్కును దాటిన మొట్టమొదటి భారతీయ బ్యాటర్‌గా తిలక్ వర్మ చరిత్ర సృష్టించాడు. ఈ క్రమంలో అతడు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ వంటి దిగ్గజాలను సైతం వెనక్కి నెట్టడం విశేషం. క్రికెట్ మైదానంలో రికార్డులు సృష్టించడం, అవి బద్దలవడం సహజమే అయినా.. దేశానికి చెందిన ఇద్దరు యువ తారల మధ్య జరిగిన ఈ పరుగుల పోటీ అభిమానులకు అసలైన మజాను అందించింది. ఇంగ్లాండ్ పర్యటనలో జులై 1వ తేదీన జరిగిన మొదటి టీ20 మ్యాచ్‌లో ఓపెనర్ అభిషేక్ శర్మ తన తుఫాన్ బ్యాటింగ్‌తో అంతర్జాతీయ

TO-DAY TELANGANA
Telugu News Paper
తెలంగాణ
తెలుగు దినపత్రిక
నిజం మా నైజం

# సెన్సార్ పనులు పూర్తి చేసుకున్న 'ఓ సుకుమారి'...




ఐశ్వర్య రాజేశ్, తిరువీర్ జంటగా నటించిన 'ఓ సుకుమారి' సినిమా సెన్సార్ కార్యక్రమాలను పూర్తి చేసుకుంది. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ ఈ చిత్రానికి U/A సర్టిఫికెట్ జారీ చేసింది. ఫాంటసీ అంశాలతో కూడిన ఈ రొమాంటిక్ కామెడీ చిత్రాన్ని జులై 1న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. గ్రామీణ నేపథ్యంలో సాగే ఈ కథలో భరత్ దర్శన్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. గంగా ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై మహేశ్వర రెడ్డి మూలి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. రాజకీయ నాయకుడు కావాలనుకునే ఓ యువకుడు, సుకుమారి (ఐశ్వర్య రాజేష్) అనే పల్లెటూరి అమ్మాయి ప్రేమలో పడతాడు. అయితే ఆమెను ఎవరు తాకినా షాక్ కొట్టడం అనే విచిత్రమైన సమస్య చుట్టూ కథనం హాస్యభరితంగా, ఆసక్తికరంగా సాగుతుందని తెలుస్తోంది. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ సినిమా, ప్రస్తుతం పోస్ట్-ప్రొడక్షన్ దశలో ఉంది. తెలుగుతో పాటు తమిళం, ఇతర భాషల్లోనూ ఒకేసారి విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. U/A సర్టిఫికెట్ రావడంతో ఈ సినిమా కుటుంబ ప్రేక్షకులను ఆకట్టుకునే ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా నిలుస్తుందని అంచనాలు నెలకొన్నాయి.




# విజయ్ సేతుపతి వల్లే ఆ పాత్రలో మెప్పించా : ఐశ్వర్య రాజేశ్

హీరోయిన్ ఐశ్వర్య రాజేశ్, వైవిధ్యమైన పాత్రలతో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. ఇటీవల 'సంక్రాంతికి వస్తున్నాం' చిత్రంతో ఐశ్వర్య ఘన విజయాన్ని అందుకుంది. తిరువీర్ సరసన నటించిన 'ఓ సుకుమారి' సినిమా విడుదలకు సిద్ధమవుతోంది. భరత్ దర్శన్ దర్శకత్వంలో గంగా ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై మహేశ్వర్ రెడ్డి మూలి నిర్మించిన ఈ చిత్రం జూలై 17న థియేటర్లలోకి రానుంది. ఈ సినిమా ప్రమోషన్స్ ఇంటర్వ్యూలో ఐశ్వర్య తన కెరీర్ ఆరంభంలో ఎదురైన ఒక ఆసక్తికరమైన సాహసాన్ని గుర్తుచేసుకుంది. తనకు కేవలం 22 ఏళ్ల వయసు ఉన్నప్పుడే 'కా పే రణసింగం' (వైఫ్ ఆఫ్ రణసింగం) అనే చిత్రంలో ఇద్దరు పిల్లల తల్లిగా నటించానని ఆమె వెల్లడించింది. కెరీర్ పతనం అవుతుందేమోనన్న భయాలున్న ఆ చిన్న వయసులో, అంతటి బరువైన పాత్రను చేయడానికి హీరో విజయ్ సేతుపతి తనకు కొండంత అండగా నిలిచారని తెలిపింది.ఆ పాత్రను తాను సమర్థవంతంగా పోషించగలనని విజయ్ సేతుపతి నమ్మడమే కాకుండా, సెట్స్‌లో హావభావాలు ఎలా పండించాలో దగ్గరుండి నేర్పించారని ఐశ్వర్య చెప్పింది. విజయ్ సేతుపతి వంటి గొప్ప నటుడి ప్రోత్సాహం వల్లే ఆ పాత్రలో మెప్పించగలిగానని తెలిపింది.

# 'సత్లుజ్' వివాదం.. సినిమాలో దేశ వ్యతిరేక శక్తులు దుర్వినియోగం చేసే సన్నివేశాలు?

## జీ5 నుంచి 'సత్లుజ్' సినిమా తొలగింపు




పంజాబీ నటుడు దిల్‌జిత్ దోసాంజ్ ప్రధాన పాత్రలో నటించిన 'సత్లుజ్' చిత్రాన్ని జీ5 ఓటీటీ వేదిక నుంచి తొలగించారు. సినిమాలోని కొన్ని సన్నివేశాలను భారత్ వ్యతిరేక శక్తులు దుర్వినియోగం చేసే అవకాశం ఉందన్న ఆందోళనతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు కేంద్ర ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ఈ చిత్రం తొలుత 'పంజాబ్ 95' పేరుతో రూపొందింది. థియేటర్లలో విడుదలకు అనుమతి రాకపోవడంతో ఇటీవల 'సత్లుజ్' పేరుతో జీ5లో విడుదల చేశారు. అయితే విడుదలైన మరుసటి రోజే చిత్రాన్ని తొలగించారు. సినిమాలోని కొన్ని భాగాలపై గతంలోనే అభ్యంతరాలు వ్యక్తమయ్యాయని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. అవే అంశాలు దేశ వ్యతిరేక శక్తులకు ఉపయోగపడే ప్రమాదం ఉందని భావించినట్లు పేర్కొన్నాయి. ఈ చిత్రం పంజాబ్‌లో ఉగ్రవాదం తీవ్రంగా ఉన్న సమయంలోని పరిస్థితుల ఆధారంగా తీశారు. అప్పుడు ఎన్‌కౌంటర్లు, మానవ హక్కుల ఉల్లంఘనలు జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయి. వాటిని వెలుగులోకి తీసుకువచ్చిన సామాజిక కార్యకర్త జస్వంత్ సింగ్ ఖల్రా జీవితం ఆధారంగా సినిమాను తెరకెక్కించారు.

చిత్రాన్ని తొలగించిన విషయాన్ని జీ5 అధికారికంగా ధ్రువీకరించింది. తదుపరి ఆదేశాలు వచ్చే వరకు ఈ సినిమా భారత్‌లో అందుబాటులో ఉండదని ప్రకటించింది. అయితే చిత్ర బృందానికి తమ పూర్తి మద్దతు ఉంటుందని స్పష్టం చేసింది. చట్టపరమైన అన్ని మార్గాలను అనుసరించి వీలైనంత త్వరగా సినిమాను మళ్లీ ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తామని జీ5 వెల్లడించింది.

ఇక దిల్‌జిత్ దోసాంజ్ ఇన్‌స్టాగ్రామ్‌లో స్పందించారు. "చీకటిని నేను సవాల్ చేస్తున్నాను" అంటూ పోస్ట్ చేశారు. తర్వాత లైవ్‌లో మాట్లాడుతూ, ఒకసారి ఇంటర్నెట్‌లోకి వచ్చినది పూర్తిగా తొలగించలేరని అన్నారు. "నన్ను ఎంత ఇబ్బంది పెట్టినా పంజాబ్‌తోనే ఉంటాను" అని వ్యాఖ్యానించారు. సినిమా తొలగింపును ఆమ్ ఆద్మీ పార్టీ ఎంపీ మల్వీందర్ సింగ్ కాంగ్, కాంగ్రెస్ ఎమ్మెల్యే సుఖ్‌పాల్ ఖైరా తప్పుబట్టారు. సరైన వివరణ లేకుండా సినిమాను తొలగించడం నిరాశ కలిగించిందని అన్నారు. 'సత్లుజ్' చిత్రం 2022లో సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (సీబీఎఫ్‌సీ)కి వెళ్లింది. అప్పట్లో 127 కట్‌లు సూచించారని చిత్ర నిర్మాతలు ఆరోపించారు. మూడు సంవత్సరాల తర్వాత ఓటీటీలో విడుదలైన ఈ చిత్రం మళ్లీ వివాదంలో చిక్కుకుంది.

# ఏనుగు దంతాల కేసు: హైకోర్టు ముందుకు మోహన్‌లాల్ ఐటీ డిక్లేరేషన్ పత్రాలు



మలయాళ సూపర్ స్టార్, పద్మభూషణ్ మోహన్‌లాల్‌ను సుదీర్ఘకాలంగా వేధిస్తున్న ఏనుగు దంతాల అక్రమ నిల్వ కేసు కేరళ హైకోర్టులో సరికొత్త మలుపు తిరిగింది. గతంలో ఆయన ఆదాయపు పన్ను శాఖకు సమర్పించిన వాలంటరీ డిస్క్లోజర్ స్కీమ్ నివేదిక ఇప్పుడు న్యాయస్థానం ముందుకు వచ్చింది. ఆ పత్రాల ప్రకారం... మోహన్‌లాల్ వద్ద కేవలం నాలుగు మాత్రమే కాకుండా, మొత్తం 10 ఏనుగు దంతాలతో పాటు దంతాలతో చేసిన మరో 13 కళాఖండాలు (విగ్రహాలు) ఉన్నాయి. ఈ వివరాలను ఆయన స్వయంగా వెల్లడించారు. 2011 జూన్ నెలలో మోహన్‌లాల్‌కు చెందిన ఇళ్లు, ఆఫీసులపై ఆదాయపు పన్ను శాఖ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో కొచ్చిలోని ఆయన సొంత నివాసంలో నాలుగు ఏనుగు దంతాలు దొరికాయి. వన్యప్రాణి సంరక్షణ చట్టాల ప్రకారం ముందస్తు అనుమతులు లేకుండా ఇలాంటి నిషేధిత వస్తువులను దగ్గర ఉంచుకోవడం నేరం కావడంతో కేరళ అటవీ అధికారులు నాడు ఆయనపై కేసు నమోదు చేశారు. ఈ వ్యవహారం గత పదేళ్లుగా కోర్టు పరిధిలోనే నలుగుతోంది.

మరోవైపు, మోహన్‌లాల్ ఎలాంటి చట్టవిరుద్ధ పనులకు పాల్పడలేదని ఆయన తరపు న్యాయవాదులు వాదిస్తున్నారు. ప్రభుత్వం గతంలో ప్రవేశపెట్టిన ప్రత్యేక 'ఐవరీ అమ్నెస్టీ' పథకం కింద ఈ సమాచారాన్ని ముందే డిక్లేర్ చేశామని కోర్టుకు వివరించారు. అయితే, ఐటీ శాఖకు వివరాలు అందజేసినప్పటికీ... అటవీ చట్టాల ప్రకారం ఈ దంతాలను కలిగి ఉండటానికి అవసరమైన అధికారిక యాజమాన్య ధ్రువీకరణ పత్రాన్ని మోహన్‌లాల్ సకాలంలో పొందారా? లేదా? అనే లీగల్ పాయింట్‌పైనే ప్రస్తుతం హైకోర్టులో ప్రధానంగా విచారణ సాగుతోంది.

# 28 ఏళ్ల గ్యాప్ తర్వాత మ్యాజిక్ కాంబో

## 'కింగ్ 100' మూవీలో టబు ఎంట్రీ!





టాలీవుడ్ కింగ్ అక్కినేని నాగార్జున కెరీర్‌లో ఎంతో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న 100వ చిత్రం (కింగ్ 100) ఈ మూవీ గురించి వస్తున్న ఒక్కో అప్‌డేట్ అంచనాలను ఆకాశానికి తీసుకెళ్తోంది. ముఖ్యంగా నాగార్జున సరసన ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో నటించిన అలనాటి అందాల తార టబు.. దాదాపు 28 ఏళ్ల సుదీర్ఘ గ్యాప్ తర్వాత మళ్లీ నాగ్ సరసన ఈ సినిమాలో కనిపించబోతోందనే వార్త టాలీవుడ్‌లో సెన్సేషన్‌గా మారింది. అయితే ఈసారి ఆమె రోల్ చాలా డిఫరెంట్‌గా ఉంటుందని టాక్. ఆ ఇంట్రెస్టింగ్ డీటెయిల్స్ ఇప్పుడు చూద్దాం.

ఊహించని రోల్‌లో కనిపించనున్న టబు: గతంలో నాగార్జున, టబు కాంబినేషన్ అనగానే ప్రేక్షకులకు వారిద్దరి మధ్య కెమిస్ట్రీ, రొమాంటిక్ సీన్స్ మూవీస్ నిన్నేపెళ్లాడట, ఆవిడా మా ఆవిడే, ఇలా ఎన్నో గుర్తొస్తాయి. అప్పట్లో వీరిద్దరికీ ఇండస్ట్రీలో ఒక ప్రత్యేకమైన అభిమాన వర్గం ఉంది. అయితే, ఈ 100వ సినిమాలో టబు హీరోయిన్‌గా కాకుండా.. నెగటివ్ షేడ్స్ ఉన్న ఒక పవర్‌ఫుల్ ప్రతినాయిక పాత్రలో కనిపించబోతున్నట్లు సమాచారం. ఇన్నాళ్లూ వీరిని లవర్స్‌గా చూసిన ఆడియన్స్‌కు.. ఇప్పుడు నాగ్‌కు అపోజిట్‌గా టబు విలనిజం చూపించబోతోందనే బజ్ సినిమాపై క్యూరియాసిటీని రెట్టింపు చేసింది

: అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్‌పై నాగార్జున స్వయంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి రా కార్తీక్ దర్శకత్వం వహిస్తున్నారు. ఇండస్ట్రీ టాక్ ప్రకారం.. పేదరికం నుంచి స్వయంకృషితో ఒక పెద్ద సంపన్నుడిగా ఎదిగిన ఓ వ్యక్తి జీవిత కథ ఆధారంగా ఈ సినిమా రూపొందుతోందట. ఇక ఇందులో తండ్రీకూతుళ్ల మధ్య సాగే ఎమోషన్స్ సినిమాకు మెయిన్ హైలెట్ అని తెలుస్తోంది. అలాగే ఈ క్రేజీ ప్రాజెక్ట్‌లో సుష్మిత భట్ కూడా ఒక కీలక పాత్రలో నటిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ సైలెంట్‌గా శరవేగంగా సాగుతోంది. జూలై 10 తర్వాతే అసలైన అప్‌డేట్: తాజాగా అఖిల్ అక్కినేని నటించిన 'లెనిన్' సినిమా ప్రీ-రిలీజ్ ఈవెంట్‌లో పాల్గొన్న నాగార్జున.. తన 100వ సినిమా గురించి ఫ్యాన్స్‌కు ఒక అదిరిపోయే హామీ ఇచ్చారు. జూలై 10 తర్వాత 'కింగ్ 100'కు సంబంధించిన అఫీషియల్ అప్‌డేట్స్ ఇస్తానని ఆయన ప్రకటించారు. ఇక దీంతో జూలై మధ్య వారం నుంచి ఈ సినిమాకు సంబంధించిన అసలైన వివరాలు, అలాగే టబు క్యారెక్టర్‌పై వస్తున్న వార్తల్లో నిజమెంత అనే విషయాలపై మేకర్స్ క్లారిటీ ఇచ్చే అవకాశం ఉంది.బాక్సాఫీస్ దగ్గర కింగ్ మార్క్ ర్యాంపేజ్: నాగార్జున తన కెరీర్‌లో ఎన్నో మైల్ స్టోన్ సినిమాలు చేశారు. ఇప్పుడు రాబోతున్న ఈ 100వ సినిమా ఆయనకు మరింత స్పెషల్. 28 ఏళ్ల తర్వాత టబు లాంటి వెర్సటైల్ యాక్ట్రెస్ ఈ ప్రాజెక్ట్‌లోకి రావడం, అది కూడా విలన్ పాత్ర అనగానే అంచనాలు నెక్స్ట్ లెవెల్‌కు వెళ్లిపోయాయి. ఇక అధికారిక ప్రకటన వచ్చే వరకు ఇవన్నీ ఇండస్ట్రీ బజ్ అయినప్పటికీ.. ఒకవేళ ఇదే నిజమైతే మాత్రం థియేటర్లలో నాగ్, టబుల మైండ్ బ్లోయింగ్ పర్ఫార్మెన్స్‌తో బాక్సాఫీస్ దగ్గర కింగ్ మార్క్ ర్యాంపేజ్ చూడటం ఖాయం

# 'అమీర్ లోగ్' టీజర్.. ఫుల్ గా హైప్ పెంచేలా.

చిన్న సినిమాకు ప్రేక్షకుల్లో గుర్తింపు రావాలంటే కంటెంట్ తో పాటు సరైన ప్రమోషన్, రిలీజ్ కూడా చాలా ముఖ్యం. ఆ విషయంలో టాలీవుడ్ హీరో రానా దగ్గుబాటి చిన్న చిత్రాలకు తనవంతు అండగా నిలుస్తున్నారు. వైవిధ్యమైన కంటెంట్ తో తెరకెక్కిన సినిమాలను ప్రేక్షకుల్లోకి తీసుకెళ్లేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. తాజాగా యూత్ ఫుల్ ఎంటర్టైనర్ గా రూపొందిన అమీర్ లోగ్ సినిమాకు ఆయనకు చెందిన స్పిరిట్ మీడియా అండగా నిలిచింది. ఇప్పటికే ఆ చిత్రంపై ఆసక్తి నెలకొనగా.. తాజాగా విడుదలైన టీజర్ సినిమాపై హైప్ మరింత పెంచేలా కనిపిస్తోంది. హైదరాబాద్ రామానాయుడు స్టూడియోస్ లో జరిగిన కార్యక్రమంలో అమీర్ లోగ్ టీజర్ ను మూవీ టీమ్ రిలీజ్ చేసింది. ప్యూర్ హైదరాబాదీ సోల్ అనే కాన్సెప్ట్ కు తగ్గట్లుగానే టీజర్ ను కట్ చేశారు. హైదరాబాద్ గల్లీలు, లోకల్ కల్చర్, అక్కడి యువత మాట్లాడుకునే స్లాంగ్ తో టీజర్ ఫన్నీగా సాగింది. ముఖ్యంగా ముగ్గురు స్నేహితుల మధ్య వచ్చే సన్నివేశాలు, కామెడీ డైలాగ్స్ యూత్ ను ఆకట్టుకునేలా ఉన్నాయి. సాధారణంగా హైదరాబాద్ బ్యాక్ డ్రాప్ తో సినిమాలు వచ్చినప్పుడు అక్కడి కల్చర్ న్యాచురల్ గా చూపించడం కీలకం. ఏమాత్రం తేడా వచ్చినా ఆర్టిఫీషియల్ గా అనిపించే అవకాశం ఉంటుంది. అయితే అమీర్ లోగ్ టీజర్ లో మాత్రం ఆ విషయంలో మూవీ టీమ్ జాగ్రత్తలు తీసుకున్నట్లు కనిపిస్తోంది. లోకల్ స్లాంగ్, గల్లీ ముచ్చట్లు, యువత మధ్య జరిగే సరదా సంభాషణలను సహజంగా చూపించే ప్రయత్నం చేశారు. సినిమాలో ఎంసీ హరి, మనోజ్, శశిధర్ లీడ్ రోల్స్ లో నటించారు. హైదరాబాద్ గల్లీల్లో తిరిగే ముగ్గురు యువకుల పాత్రల్లో వీరు సహజంగా కనిపించారు. ముఖ్యంగా వారి మధ్య కెమిస్ట్రీ, బాడీ లాంగ్వేజ్, డైలాగ్ డెలివరీ టీజర్ లో హైలైట్ గా నిలిచాయి. కొత్త నటీనటులే అయినప్పటికీ పాత్రలకు తగ్గట్లుగా కనిపించడం సినిమాకు ప్లస్ అయ్యే అవకాశం ఉంది. వేద జలంధర్, రావణ్ నిట్టూరు, విశ్వేందర్ రెడ్డి, సాయియోగి కీలక పాత్రల్లో నటించారు.

